

శ్రీసచ్చిదానంద
సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై!

సద్గురు శ్రీసాయినాథుని
శరద్బాబూజీ కీ జై!







# గురుకృప

సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...





శ్రీసచ్చిదానంద
సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై!

సద్గురు శ్రీసాయినాథుని
శరద్బాబూజీ కీ జై!








# గురుకృప

సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

విజయదశమి సంచిక





## తొలి అడుగులు - సాయిదీవెన

శ్రీబాబూజీ త్రికరణశుద్ధిగా చేస్తున్న అన్వేషణకు శ్రీసాయి అనుగ్రహం వెన్నంటి నిలిచింది. వారికి వచ్చిన సంశయాలు తీర్చడానికి బాబా ఎంచుకున్న విధానం మహిమాన్వితంగా ఉండేది. దీనికి సంబంధించి శ్రీబాబూజీ ఒక సత్సంగంలో ఇలా వివరించారు. నాకు అప్పుడు 18 లేక 19 సంవత్సరాల వయసు ఉంటుంది. వేదశాస్త్రాలను బాగా చదువుతుండేవాడిని. వాటిల్లో పుణ్యక్షేత్రాల దర్శనాన్ని, తీర్థాల మహిమను ఎంతో గొప్పగా వర్ణించేవారు. అది చదివినపుడు నాకు “మహాత్ములు తీర్థాలను ఎందుకు దర్శించేవారు?” అన్న సందేహం కలిగింది. నేను ఓ రోజు ఆరుబయట ప్రదేశంలో ఉన్నప్పుడు దాని గురించి వివిధ శ్లోకాలు, పురాణాల్లో చెప్పబడిన విషయాలను ఆలోచిస్తున్నాను. ఇంతలో హఠాత్తుగా పెద్ద గాలి వీచింది. బాగా చీకిపోయి పాతదైన కాగితం ఒకటి ఎగిరొచ్చి నా ముందు పడింది. నేను దానిని తీసుకొని చూసాను. అది ‘నారదభక్తి సూత్రాల’లోని ఒక పేజీ. సరిగ్గా అదే పేజీలో ఉన్న సూత్రంలో ఒకరు “మహాత్ములు పుణ్యక్షేత్రాలను ఎందుకు దర్శిస్తారు?” అని నారదుని అడిగారు. దానికి నారదుడు “పుణ్యక్షేత్రాలను మరింత పవిత్రం చేయడానికే మహాత్ములు పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు’’ అని సమాధానమిచ్చారు. అదీ శ్లోకం. బాబా తలచుకుంటే మనమెక్కడున్నా సమాధానమివ్వగలరని అప్పుడనుకున్నాను.

– శ్రీబాబూజీ





## ఆకాశంలో శరశ్చంద్రుడు - సాయిదీవెన

మాస్టర్‌గారు, శ్రీబాబూజీ ఒకరిపట్ల ఒకరు ఎంతో ప్రేమానురాగాలు, ఆదరాభిమానాలు చూపేవారు. మొట్టమొదట 1973లో ‘ది మాస్టర్’ అనే శీర్షికతో మాస్టర్‌గారి గురించి ఇంగ్లీష్‌లో ఒక వ్యాసాన్ని శ్రీబాబూజీ వ్రాశారు. అదే మొత్తం మీద మాస్టర్‌గారి గురించి వ్రాయబడ్డ మొట్టమొదటి వ్యాసం.

దాదాపు 14సం॥ల పాటు మాస్టర్‌గారి సన్నిహిత సాహచర్యంలో శ్రీబాబూజీ గడిపారు. ఆ సమయంలో మాస్టర్‌గారి అంతరంగ ‘ఆకాశం’లో ‘శరశ్చంద్రుని’ ప్రేమ వెన్నెల పరచుకొని శోభిల్లింది. మాస్టర్‌గారి దగ్గర శ్రీబాబూజీ స్థానం ప్రత్యేకంగా ఉండేది. ఎంతోమంది ఉన్నా, శ్రీబాబూజీ మాటకు, అభిప్రాయానికి మాస్టర్‌గారు చాలా విలువనిచ్చేవారు. కొన్ని సమయాల్లో సలహాలు తీసుకొనేవారు. కొన్నిసార్లు నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు అక్కడ వారిని, శ్రీబాబూజీని సంప్రదించమని చెప్పేవారు. బయట ప్రపంచానికి, వారి మధ్య బంధం గురుశిష్యుల సంబంధంగా అనిపించినా, వాస్తవానికి ఆ ‘సాయిబంధం’ అనిర్వచనీయమైనది. వారు మంచి స్నేహితుల్లా, అంతకు మించిన అనుబంధంతో ఎంతో ఆత్మీయంగా ఉండేవారు. మాస్టర్‌గారి పట్ల శ్రీబాబూజీకి ఉన్న ప్రేమాభిమానాలకు చిన్న ఉదాహరణ ఇది–మాస్టర్‌గారు సాయిలో ఐక్యం చెందినప్పుడు వారి పార్థివదేహాన్ని శ్రీబాబూజీ కడసారిగా దర్శించుకొని, నమస్కరించి నుదిటిపై నిలువుగా ఊదీని రాశారు. మాస్టర్‌గారికి చివరిసారి చేసుకున్న ఆ సేవకు ఒక జ్ఞాపకంగా, స్మరణగా, గుర్తుగా, శ్రీబాబూజీ జీవిత పర్యంతం బాబా ఊదీని, తమ నుదిటిపై నిలువుగానే ధరించేవారు. మాస్టర్‌గారి పట్ల వారికున్న ప్రేమ అంతటిది.

– సాయిదీవెన



దర్శించమన్న ఆ పరమాత్ముని వైభవం పదాలకందేది కాదు. ఈ జగత్తులోని అన్ని ప్రశ్నలకు సమాధానమైన 'మౌనం' – మాటగా ప్రభవించి, శ్రీసాయి తమ ప్రేమనంతా రంగరించి, 'శ్రీబాబూజీ'గా మాకు ప్రసాదించారు. శృతి, స్మృతి, పురాణేతిహాసాల సారమో, మా గురుదేవుల సాధనా ఫలమో, వారికి మాపై ఉన్న ప్రేమానురాగమో, "సాయివంటి దైవంబు లేడోయి, లేడోయి" అన్న వారి మధుర స్వప్నాన్ని మాకు స్పష్టత, పరిపూర్ణతలకు కూడిన సాయిపథంగా వరమిచ్చారు.

'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి' అన్న గురుదేవుల వాణిలో ప్రతిధ్వనించేది శ్రీసాయిపట్ల వారికున్న అపరిమిత ప్రేమ ఒక్కటే కాదు. వారు నినదించినది, ప్రకటించినది ఒక పరమసత్యాన్ని. ఆధ్యాత్మిక చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగని అద్భుతాన్ని. ఆ అద్భుతం పేరు శ్రీసాయిబాబా. ఆ పరమసత్యం "సాయివంటి దైవంబు లేడోయి లేడోయి".

అయితే మన గురుదేవుల పట్ల మనకుండే ఇష్టం, ప్రేమల వెలుగులో వారికి బాబా పట్ల ఉండే అనన్య ప్రేమను చూడడంతో మొదలయ్యే మన ప్రయాణం, గురుదేవుల విశిష్టత, మహోన్నత వ్యక్తిత్వం అవగతమయ్యే కొద్దీ శ్రీసాయి వంటి దైవం ఎలా లేరు? అన్న ప్రశ్నకు సమాధానం దిగంతాలలో దర్శనమిస్తుంది.

విశ్లేషించుకుంటే "సాయివంటి దైవంబు లేడోయి లేడోయి" అన్నది వారి ఆశయ సాధనే అయినా, మనందరం దాని వెనుక ఆంతర్యాన్ని అవగతం చేసుకునే శోధనా క్రమంలో మనం వేసుకునేది మన తరింపుకు బాటే అన్నది సత్యం. ఆ సత్స్వరూపుని సద్దర్శనం చేసుకునే ఈ ప్రయాణంలో ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించమని, మనలో శ్రద్ధ–సబూరీలను కలిగించమని, పూజ్యగురుదేవుల చరణ కమలాలకు శిరస్సు వంచి నమస్సులర్పిస్తోంది గురుకృప. **–గురుకృప**

# సాయి ఊసే... సాయి ధ్యాసే...
# లేదు లేదిక వేరే బాట



నేను బాబాకు చెందినవాడిని. బాబా నావాడు! అనేటువంటి ఆ అనుబంధం, ఆ అనుభవం, ఆ గుర్తింపు అది చాలు! దానిని నీవు గుర్తుపెట్టుకొన్నంత వరకుఅదే నిజమైన స్మరణ అవుతుంది. స్మరణ అంటే గుర్తు పెట్టుకోవడం.






సంపుటి : 21
సంచిక : 4






అక్టోబర్ 18
2018




## సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి.
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞాన సౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

– శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో


4 పథగామి - గురుకృప
7 గురుకృపాలహరి - గురుకృప
11 అనంతమైన శ్రీసాయి ప్రకృతి.... - గురుకృప
16 సమాధానం చెప్పే సమాధి - శరచ్చంద్రికలు
28 శతవసంత సమాధానోత్సవం.. - గురుకృప





నిర్వహణ : **గురూజి ఆశీస్సులతో – గురుబంధువులు**

**GURUKRUPA**

Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info

# పథగామి

ప్రతివాడికి వాడిదైన ప్రత్యేకమైన స్వభావం వుంటుంది. ప్రతివాడికి వాడి కన్నా వాడి స్వభావం బలంగా వుంటుంది. ఆ స్వభావం పశు స్వభావమా? మానవ స్వభావమా? అనేది ముఖ్యం. పశుత్వంలోంచి మానవత్వంలోకి, మానవత్వంలోంచి దైవ(దివ్య)త్వంలోకి, దైవత్వంలోంచి బ్రహ్మత్వంలోకి ప్రవేశించడానికి నీ స్వభావమే నీకు ఉపకారి, అపకారి కూడా. ఒక ఆరాధన చూద్దాం. అంటే స్వభావం ఏ విధంగా సహకరిస్తుందో తెలుస్తుంది. ఇది దైవీ స్వభావానికి దగ్గరగా వుందా? పశుస్వభావానికి దగ్గరగా వుందా? మానవ స్వభావంగా వుందా? ఈర్ష్య, అసూయలతో ఉందా? బద్ధకంగా వుందా? సోమరిగా వుందా? స్వభావం రోజుకో రకంగా వుంటుంది. ఇట్టి దాన్ని సరిదిద్దుకోవడానికి గురువు యొక్క ఆశ్రయం చాలా అవసరం. ఎందుకంటే నీకు నీవుగా సరిదిద్దుకోలేవు. నువ్వు చేసుకుంటేనే అది ఇట్లా తయారయ్యింది. అది స్వభావం. నీ స్వభావం ఇలా తయారవ్వడానికి కారణం నువ్వే. ప్రతి వారు వారి స్వభావమును వారే జన్మల తరబడి అదొక మాదిరిగా తయారు చేసుకుంటారు. వారి స్వభావం వారికే ఇబ్బందిగా వుంటుంది. అందుకని వాడు సంతోషంగా వుండలేరు. ఇష్టమైన వాళ్ళు కనబడితే ఒకరకంగా, ఇష్టంలేని వాళ్ళు కనబడితే ఇంకోరకంగా ఉంటుంది. కోపము, చిరాకు, అసహనం... ఇలా వుంటాయి. ప్రతి వారు వారి వారి స్వభావంలోంచే అన్నీ చూస్తూ, నిర్ణయాలు చేస్తుంటారు. (దృష్టిమారాలి) అందుకనే మనవాళ్ళు చెప్పినది, తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్ళు అంటారు. మూడే కాళ్ళున్నాయి అంటాడు. కాళ్ళు నాలుగు అంటే ఒప్పుకోడు. ఎందుకు ఒప్పుకోడంటే వాడు ఒకటి పట్టేసుకున్నాడు. వాడికి మూడూ కనబడుతున్నాయి. వాడు పట్టుకున్న కాలు వాడికి కనబడదు కదా! (అందుకే గురువు అన్న పెద్ద అద్దంలో మనల్ని చూచుకుంటే కనబడుతుంది అది కూడా. అప్పుడే మనకు స్పష్టత. అదే గురుపథం). అలా ప్రతివారు తన స్వభావంలోంచి తమను దర్శించినప్పుడు తాను ఏమనుకున్నాడో ఎప్పటికీ అదే! కొంతమంది మనుషుల మీద కొన్ని కొన్ని అభిప్రాయాలు స్థిరంగా వుండిపోతాయి కదా! ఏమో! వాడు ఏమైనా మారేడేమో? మనకు తెలియదు కదా! ఎట్లా మారతాడు. మనమేం మారలేదు కదా! నా అంతటి వాడిని నేనే మారనప్పుడు వాడేం మారతాడు. వాడు అలాగే



సర్వత్రా సర్వజీవులలోను ప్రకాశించే చైతన్యాన్ని మనచే దర్శింపచేయడమే శ్రీసాయి ద్వారా ప్రకటమైన లీలా ప్రబోధాల యొక్క పరమార్థం. ఆ సత్యాన్ని దర్శించడమే సాయిభక్తుల సాధన లక్ష్యం.





బారుల్లా శిరిడీకి ప్రజలు చేరతారు. అని బాబా చెప్పిన మాట ఈనాడు అక్షర సత్యమయింది. 'నా సమాధి సమాధానమిస్తుంది' అని బాబా చేసిన బాస ఆ మహితాత్ముని పదకమలాలను చేరిన ప్రతీ ఒక్కరికి ఇహములో దారి చూపి పరమువైపుగా అడుగులు వేయిస్తోంది. "నావైపు ఒక్క అడుగు వేయి... నేను నీ వైపు పది అడుగులు వేస్తానన్న" శ్రీసాయి అభయం అడిగిందే తడవుగా, అడుగు వేసిన మరుక్షణం ఆ కరుణామయుని అవ్యాజప్రేమానుభవాన్ని అనుభవంలోకి తెస్తోంది. "గురువును నమ్ముకో! అదే అసలైన సాధన. గురువే అన్ని దైవాలు" అని బాబా చెప్పడమే కాదు, 'అల్లా వారికి అప్పచెప్పిన ఈ పైసలను' అనంతమైన వారి ప్రేమకు సాక్ష్యమా? అన్నట్లు మమ్ము మా గురుదేవులు, అవ్యాజ ప్రేమచక్రవర్తి, మనిషి దైవంగా ఎదగాలన్న ఆశయస్ఫూర్తి, కేవలం మమ్ము శ్రీసాయి చరణాలను చేర్చాలని దివి నుండి భువికి దిగివచ్చిన తేజోమూర్తి, మానవతా దీప్తి, శ్రీసాయి అనుగ్రహకీర్తి, పూజ్యులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ ఒడిలో ఒదిగి ఆనంద కేరింతల చిన్నారుల్లా జీవించమని దీవించారు. బాబా చెప్పిన మాట బాటగా చేసుకున్న పథగాములకు 'దైవమైన' మా 'గురుదేవులు' ఒక స్పష్టమైన మార్గనిర్దేశనం చేసారు "సాయివంటి దైవంబు లేడోయి, లేడోయి" అని ప్రజలందరూ ఏకకంఠంతో గానం చేయాలి. అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష. అదొక మధుర స్వప్నం–అని.

వారి మధురస్వప్నాన్ని మానవజాతికి సందేశంగా అందించి, జీవన సాఫల్యానికి లేదు మరో దారి అని చెప్పకనే చెప్పారు శ్రీబాబూజీ. ఆధ్యాత్మిక ప్రయాణం ఒక రోజుతోనో, కొన్ని జన్మలతోనో మాత్రమే ముడిపడింది కాదు. ఒక ఎల్లలు లేని పరిణామం – మనిషి దైవంగా మారేంతవరకు ఆ పరిణామంలోని ప్రతీ అడుగులో చేయిపట్టి నడిపించే అజ్ఞాతమూర్తి మన 'గురువు'. ప్రతీక్షణం మనతో ఉండి, తాను 'దైవమై' ఉండి, దైవాన్ని తెలుసుకొమ్మని అనుక్షణం 'గుర్తు' చేసే గగనకీర్తి 'గురువు'! సాగరానికి ఒక తీరాన నిలబడి ఆవల తీరాన్ని దర్శించాలంటే సాధ్యమయ్యేనా? దైవమైన సాయిస్వరూపమూ అంతే! శ్రీసాయి ప్రతి కదలికా సృష్టిలో జరిగే ఒక గొప్ప మహత్కార్యానికి పీఠిక. నిజానికి సృష్టి, స్థితి, లయ, మనిషి, మనసు, చరాచర జీవులు అన్నిటికీ ఆవల ఈ విశాల విశ్వంలో అన్ని స్థితులకు అతీతమైన చరమస్థితి శ్రీసాయినాథుని ఆకృతి. మనతో ఉంటూ, మనలో ఉంటూ, మనతోనే ఉంటున్న చరాచర జీవులన్నింటిలోనూ ఉంటూ, తనని తాను దర్శించుకుంటూ, మనల్ని



సాయిలీలలు ఎక్కడా ఆకాశం నుండి ఊడిపడి అద్భుతాలుగా జరగవు. మన చుట్టూ ఉన్న వ్యక్తుల ద్వారానే ఆయన యొక్క దయ, కరుణ, రక్షణ అత్యంత సహజంగా అందుతుంది.



అనుభవించలేకున్నాము. దానిని ఆస్వాదించేందుకు సిద్ధంగా లేము. దేనినైతే మనం ఆనందించగలమో, దేనిని మనం స్వీకరించి సంపూర్ణంగా అనుభవించగలమో దానిని బాబా తప్పక అనుగ్రహిస్తారు. అనుగ్రహిస్తున్నారు. బాబా మనకెంతో ప్రసాదించాలని నిరంతరం ఆతృతతో ఎదురు చూస్తుంటారు” అని బాబా అనుగ్రహరహస్యాన్ని శ్రీబాబూజీ వివరించారు.

అగాధమైన సముద్రం, అవధులు లేని ఆకాశంలా బాబాతత్త్వం, ప్రబోధం అనంతం. అంతులేని అగాధతత్త్వానికి అక్షరరూపుని ఇవ్వలేం. అందులోని కొన్ని పరమాణువులు మాత్రమే ఇక్కడ అక్షర పంక్తులయ్యాయి.

శ్రీసాయిబాబా దివ్యత్వాన్ని గుర్తించి ముగ్ధుడైన దాసగణుమహరాజ్ “భగవంతుని మహిమకు సాక్ష్యం చెప్పడానికి వచ్చారా బాబా!” అని ఆనంద పరవశులయ్యాడు. అలా ఆనందపరవశంతో గుండెను గొంతుకగా చేసుకొని భువనదిగంతాలలో సద్గురు మహిమను కీర్తిస్తూ ముగ్ధమైన మనస్సులు నినదిస్తున్న ఆనందహేల– శ్రీసాయిబాబా మహాసమాధి శతాబ్ది మహోత్సవాలు. ఈ సందర్భంగా శ్రీసాయి అవ్యాజమైన ప్రేమను, శ్రీసాయి ప్రబోధాన్ని ఆచరించి చూపి తండ్రికి తగ్గ బిడ్డయై, ఆ ప్రేమకు నిలువెత్తి రూపమైన పూజ్య గురుదేవులు శ్రీబాబూజీని స్మరించుకుంటూ, వారి పాదపద్మాలకు నమస్కరిస్తూ, ఈ మహోత్సవాలు అందరిలో ఆ ఆనందస్వరూపుని దర్శింపజేయాలని ప్రార్థిద్దాం.

*–‘గురుకృప’ కోసం ఉపేంద్ర*

## శతవసంత సమాధానోత్సవం... ఆనందజీవన మహోత్సవం

సద్గురు సామ్రాట్ శ్రీసాయిబాబా వారి ఐదున్నర అడుగుల దేహరూపాన్ని విడిచి దివ్యత్వపు సమాధి రూపాన్ని ధరించి నేటికి శతవసంతాలు గడిచింది. బాబాతో మనందరకు ఉన్న క‘ఋణానుబంధం’ కాకపోతే బాబా స్వరూపాన్ని మన చర్మ చక్షువులతో చూపే అవకాశం కలగడం, అందునా వారి దివ్య స్వరూపాన్ని శతవసంతాల సమయంలో దర్శించి తరించడం పూర్వజన్మల పుణ్యాన్ని ప్రక్కనపెట్టి – ఆ అనంతకృపాసాగరుని అవ్యాజ అనుగ్రహమని చెప్పవచ్చు. చీమల



బాబా తత్త్వాన్ని ప్రత్యక్ష అనుభవంలోనికి తెచ్చుకునే ప్రయత్నమే మన పూజావిధి కావాలి. గురువు ఎంతగా అర్థమైతే మనలో అంతగా భక్తి పెరుగుతుంది. అభయ స్థితి నిండుతుంది.





ఉంటాడు అనుకుంటాం. కాని నువ్వు అనుకున్నది సత్యమో, కాదో? అలా అభిప్రాయములు దురభిప్రాయములుగా మిగిలిపోతుంటాయి. ఇలాంటి స్వభావాన్ని బాగు చేయగలిగింది – ఒక్క గురువు మాత్రమే.

నీ కంటూ నీ స్వభావంలోంచి బయటపడాలనే ఒక తపన ఉండాలి. (నేనివ్వదలచుకున్నది వారు అడిగేంతవరకు అంటే ఇదేనేమో) ఆ తపనే ఒక్క అడుగు అంటున్నారు బాబా. ‘నేను సరిగ్గానే ఉన్నాను’ అనుకునేవాడు అట్లా గాడిదల్లే బ్రతికేస్తాడు (బ్రతకడం కాదు జీవించటం తెలియాలి – శ్రీబాబూజీ) చచ్చిపోతాడు. అయిపోయింది వాడి కథ.

ఇక్కడ మనం చెప్పుకోనక్కర్లేదు. కోటానుకోట్ల జీవుల కథ ఇలాగే వుంటుంది. మనం ఏదో మనల్ని ఉద్ధరించుకోవాలని పెద్ద పెద్ద ఫోటోలు అవి పెట్టుకున్నాం కదా! వారు మరణాన్ని దాటిన వారు కదా! మొత్తం విశ్వవిజ్ఞానవిద్య తెలిసి, శాశ్వతంగా జీవులకు సహాయపడే స్థితిలో వున్నవారు. మనలను అనుగ్రహించడానికి ఉన్నారని తెలిసి, వారి ద్వారా మనల్ని మనం మెరుగు పరచుకోవడానికి ఉన్నారని తెలిసి (సమాధానమిచ్చే స్థితే – సమాధి), వారి ద్వారా మనల్ని మనం మెరుగుపరచు కోవడానికి చేసే ప్రయత్నంలో ఉండే వారి కోసమే గురువు. నన్ను నేను మార్చుకొంటాను అనుకునే వాడికి సద్గురువు. నా పరిస్థితులు మార్చిపెట్టడానికి కాదు, నా దృక్పథాన్ని మార్చడానికి గురువున్నది అన్నది తెలియాలి.

నేను బాగుపడితే నా పరిస్థితులన్నీ బాగుంటాయి. నేను బాగుండకపోతే, పరిస్థితులు బాగుపరిచినా మళ్ళీ పాడుచేసుకుంటాం. అంతేకదా! ఒక వరాహం బాగుందని తీసుకొచ్చి దానిని శుభ్రంగా లిక్విడ్ సోప్ వేసి బాగా కడిగి, మంచి పన్నీరుకొట్టాం. కాని అది కాసేపయిన తరువాత అందులోకే వెళ్తుంది. దాని స్వభావం వరాహ స్వభావమే కనుక. కనుక మార్పు స్వభావంలో రావాలి. పరిస్థితులలో కాదు అన్నది తెలుస్తున్నది కదా!

### స్వస్థానమునకు చేరిన జీవుడే ‘ఆనందము’ను అను‘నిత్యము’ పొందగలడు

ఆనందం కోసం పరిస్థితులు మారాలనుకోవడం కాదు. ఉన్న పరిస్థితులలో ఆనందాన్ని వెతుక్కోగలగాలి. ఎలాంటిదంటే... ముళ్ళ బాట వుంది నీవు చెప్పులేసుకుంటే సరిపోతుంది. దానికి



బాబా మీకిచ్చిన అందమైన జీవితాన్ని అర్థం చేసుకొని (గుర్తెరిగి) ఆనందంగా ఉండటానికి ప్రయత్నించండి. అది ఆయన (బాబా) కృపా స్వరూపం.



రోడ్డు అంతా శుభ్రపర్చవలసిన అవసరం లేదు కదా! నీవు భక్తుడవయ్యావని అందరూ భక్తులు కాలేరు. ఈ వివేకము నీలో సహనాన్ని, క్షమను, దయను పెంచుతుంది.

ఇప్పుడు లంచాలు తీసుకోవడానికి అలవాటు పడిందనుకోండి స్వభావం-ఇక తీసుకోకూడదు అనుకుంటే ఆరోజే ఎవరో మనం ఊహించిన దాని కంటే పెద్ద మొత్తం పట్టుకొస్తాడు లంచం. ఈ ఒక్కసారి అనిపిస్తుంది. (మనం ఇక మారము అని అనుకోగానే, బాబా ఒక సన్నివేశాన్ని సృష్టించి, నీవు మారలేదు అని తెలియచేస్తారు అంటారు శ్రీబాబూజీ). అలాగే అన్ని విషయాల్లోనూ, మనకు తెలిసి మన స్వభావంలో ఒక లోటు మనం సర్దుబాటు చేసుకొందాం అనుకుంటే, అది సర్దుబాటు చెయ్యడానికి వీల్లేకుండా దానికి వ్యతిరేకంగా ఒక సన్నివేశం వచ్చినప్పుడల్లా లొంగిపోతూ వుంటాం కదా! అంటే కాస్తో కూస్తో లోపల ఆత్మ పరిశీలన ఉండే వాడికి వాడు ఈ రోజు మాట్లాడిన దాంట్లో ఎంత సత్యం ఉన్నది, ఎంత అసత్యం ఉన్నది. ఈ రోజు చేసిన ఆలోచనలో ఎంత శుద్ధి ఉన్నది, ఎంత అశుద్ధి వున్నది అని చూసుకోవాలి కదా! అలా చూసుకోకపోతే సాధనలేదు గుర్తుపెట్టుకోండి.

సాధకుడు తనను గురించిన పరిశీలనము అనునిత్యము చేయవలసిన ఒక కార్యము. అనునిత్యం ఏ విధంగా భోజనం చేస్తాము! స్నానం చేయకపోయినా భోజనం చేస్తాం కదా! అట్లా రోజూ చేసే పనులలో నా ఆలోచనల్లో శుద్ధి ఎంత వున్నది అన్నది ఒకటి. నా మాటలలో ఎంత పవిత్రత, ఎంత సత్యం ఉన్నది? ఊరికే వాగుతున్నానా? నా చేతల్లో ఏమైనా వృద్ధి కలిగించేది ఉందా? మనం చేసే పనుల వల్ల అభ్యుదయం, ప్రగతి, పురోభివృద్ధి కలగాలట - వాళ్ళకి వీళ్ళకీ అలాంటి పనులు ఏమైనా జరిగాయా? లేకపోతే ఏదోగడిచింది ఈ రోజు.

కనుక మన స్వభావమందు మనకుగా మనం పూనుకొని కొంత ఇంతకన్నా బాగుండటానికి (ప్రయత్నం) ఒక్క అడుగు అనేది వేస్తాం అనే సంకల్పమే- దీక్ష. అలాంటి వారి దగ్గరకు సద్గురువే వస్తారు-నీవు వెతుక్కోలేవు గురువుని. అతడే నీ యొక్క సంకల్పం యొక్క తీవ్రతను బట్టి నీ దగ్గరకు వస్తాడు. మనకు మొదట బాగా శ్రద్ధ వుంటుంది. కాలక్రమంలో తగ్గిపోతుంటుంది. ఇది గమనించాలి, గుర్తించాలి. తగ్గకుండా చూసుకునేందుకు ప్రయత్నం ప్రారంభించాలి. అందుకు గురుదేవుల సహకారం తోడవుతుంది.

**- గురుకృప**



**ఉల్లాసంగా బాబా అనే ఆనందంతో పొంగిపోండి. ఆ ఆనందాన్ని నేను చూడాలి. ఆ సంతోషం చూస్తే నేనూ సంతోషపడతాను.**





ఇంధనమై, ప్రేమకు ఆజ్యంపోస్తుంది. అంతటి ప్రేమ సద్గురువు దగ్గర అనుభవమవుతుంది. "నువ్వు 'ప్రేమ' అనే అనుభవాన్ని పొందినపుడు, మన అహం క్రమంగా అందులో లీనమైపోతుంది. ఆ ప్రేమతో కలిసిపోతుంది. అది పూర్తిగా ఆ ప్రేమలో కరిగిపోయి, కలిసిపోయి తన అస్తిత్వాన్ని, రూపాన్ని కోల్పోతుంది. అహంలోనే ఆ ప్రేమ రగులుకుంటుంది. ఆ ప్రేమ పెరిగినపుడు ఆ ప్రేమాగ్నిలో అహం దహించబడిపోతుంది. ఇక అదక్కడ ఉండదు. అహం ఆజ్యం వంటిది. ప్రేమనే అగ్నికి ఆ ఆజ్యం తోడవుతుంది. కాసేపటి తరువాత చూస్తే అక్కడది ఉండదు. అది వేరే రూపంలో ఉంటుంది- దీపాన్ని చూడండి. ఆ దీపానికి ఆధారమైనది ఏమిటి? నూనె. కానీ కాసేపటి తరువాత, ఆ నూనె ఎక్కడికి పోయింది?(ఆ నూనెలాగా) మరొకదానికి ఆధారమైనది తన స్వంత అస్తిత్వాన్ని కోల్పోవచ్చు. మన అహం, విసుగు, దుఃఖం, తపన, ప్రేమ కోసం మనకుగల అవసరం, సద్గురువు పట్ల మనకు గల ఆర్తి ఇవన్నీ నూనెలా పనిచేస్తాయి. అందుకనే ముందు మనం సాయిబాబా వంటి సద్గురువు కోసం అన్వేషిస్తాం. ఒక్కసారి ఆ ప్రేమ జ్వాల రగులుకున్నాక, ఆ జ్వాల మన అహాన్ని ఆజ్యంగా వాడుకుంటుంది. కనుక అహం అప్పుడసలు లేకుండా పోతుంది. సద్గురువు యొక్క రూపం ఆ మెత్తనైన దీపపు వత్తిలాగా పనిచేస్తుంది. కోల్పోవడం ద్వారా పొందడమనేది ఏదైనా ఉంటే అది కేవలం ప్రేమలో మాత్రమే. జీవితాన్ని కోల్పోవడం ద్వారా జీవితాన్ని పొందుతారని బైబిల్‌లో క్రీస్తు చెప్పింది కూడా ఇదే" అని ప్రేమలో అహం తన అస్తిత్వాన్ని ఎలా కోల్పోతుందో శ్రీబాబూజీ వివరించారు.

"నా దగ్గరకు వచ్చే ప్రతి కుండ (భక్తులు) ఇలా తలక్రిందులుగానే వస్తుంది" అనేవారు బాబా. బోర్లించిన కుండలో నీటిని నింపలేం. అది దేనిని స్వీకరించడానికి సంసిద్ధంగా ఉండదు. నీటిలో బోర్లించిన కుండ కొంచెం ప్రక్కకు వంపితే అందులో అహం అనే గాలి పోయి ఆ స్థానంలో అనుగ్రహం అనే నీటితో నిండిపోతుందంటారు" శ్రీబాబూజీ. ప్రక్కకు వంపడమంటే అహం వదిలి బాబా పాదాలపై పడి ప్రార్థించడం. శరణాగతి చెందడం. "ఒకరికి బాబా ఏమైనా అనుగ్రహించడం లేదు అంటే దానికి బాబా వైపు నుండి ఎటువంటి కారణం ఉండదు. ఎందువల్ల అంటే బాబా అనుగ్రహిస్తున్నా స్వీకరించడానికి సంసిద్ధంగా లేము. అనుగ్రహించినది కూడా సంపూర్ణంగా



**ఈ జీవితం ఒక అందమైన నవల. దీనిని బాబా వ్రాసారు. మన జీవిత రచయిత ఆయన. దానిని చదవడానికి, ఆస్వాదించడానికి ప్రయత్నించండి. దానిని పాఠ్య పుస్తకం చేయకండి.**



అవరోధం కాదని, కోరికలు తీర్చిదిద్దడమే సాయి విధానమని శ్రీబాబూజీ తెలిపారు.

**అనుగ్రహ రహస్యం :** "ఈ అనంత విశ్వంలో భగవంతుడు సృష్టించనిది, సృష్టించలేనిదంటూ ఒకటి ఉన్నట్లయితే అది దుఃఖం మాత్రమే. దుఃఖం భగవంతుని సృష్టికాదు. అది మనం సృష్టించు కున్నదే" అంటారు శ్రీబాబూజీ. ముఖ్యంగా మన అహం, అలవాట్లు, ఆలోచనాధోరణిలు వల్ల మనకు కష్టాలు వస్తాయంటారు శ్రీబాబూజీ. "అడ్డుగోడలను పడగొడితే చాలు" అన్నారు బాబా. అవే బాబా అనుగ్రహానికి అవరోధమైన అడ్డుగోడలు. మనలో అవరోధంగా ఉన్న అలవాట్లు పోగొట్టుకోవడం ఎలా? ఆలోచనాధోరణి మారడం ఎలా? క్రొత్త అలవాట్లు, నూతన ఆలోచనా దృక్పథం ద్వారా, కొన్ని నియమాలు పెట్టుకొని ఆచరించడం ద్వారా మనలో అవరోధమైన అలవాట్లను కొంతవరకు పోగొట్టుకోవచ్చు. ఆలోచనాధోరణిలో మార్పు తీసుకురావచ్చు. అవి కొంతవరకే ఉపయోగపడతాయి. అంతిమంగా మనలో బాబా పట్ల ఉన్న ప్రేమ పెరిగే కొద్దీ, క్రమంగా మన అలవాట్లు, ఆలోచనలో మార్పు తెస్తుందంటారు శ్రీబాబూజీ. బాబా మనకేమి చేశారు. ఏమి చేస్తున్నారు. ఇంకేమి చేయబోతున్నారు. అందుకు మనమేం చేయాలి- అన్న విషయాలను, బాబా మహిమలను మననం చేసుకొని, బాబా గురించి ఇంకా ఇంకా తెలుసుకోవడం ద్వారా మనలో ప్రేమ పెరిగి, పరిణతి, పరివర్తన వస్తుందంటారు శ్రీబాబూజీ.

ఇక అహంకారం ఎలా పోతుంది? "అది ప్రాపంచిక వ్యవహారం కానీవండి, ఆధ్యాత్మికం కానీయండి- బాబా ఏ లీల చేసినా, అనుభవాన్ని ఇచ్చినా, లీలకోసం లీల చేయలేదు. మనకు స్పష్టంగా ఒక విషయం నేర్పిస్తారు. ఏమిటది? మనం చేసేదీ- చేయగలిగిందీ ఏమీ లేదు. ఆయన సంకల్పం ఎలా ఉంటే అలా జరుగుతుంది - అనే గుర్తింపు మనలో కలగజేయడానికి ప్రయత్నం చేస్తారాయన. ఆ గుర్తింపు కలగడమే శరణాగతి. ఆ శరణాగతి వస్తేనే మనిషిలో అహంకారం లేకుండా పోతుంది. ఆ తర్వాతనే బాబా సంపూర్ణతత్త్వం మనకు అవగాహనకొస్తుంది" అని అహంకారం ఎలా పోతుందో శ్రీబాబూజీ వివరించారు.

ప్రేమపథంలో తనను తాను అధిగమించే వాహకమై అహం పోషించే భూమిక ముఖ్యమైనది. అహాన్ని 'చంపడం' లేదా 'నాశనం చేయడం' బదులుగా, ఆ అహమే ప్రేమను ప్రజ్వరిల్లింపజేసి



శ్రీసాయిబాబాను నేను నిత్యం ఇంట్లో పూజించే దేవతల మధ్య ఉంచాను. శ్రీసాయిబాబా భగవంతుడే కాని ఒక సాధారణ సత్పురుషుడు మాత్రం కాదు. వారి కళ్ళలో ప్రకాశించే దివ్య తేజస్సు వారొక గొప్ప సత్పురుషుడని తెలియచేస్తుంది. వారి చర్యలు, మహిమలు అత్యద్భుతమైనవి. - ఆచార్య జి.జి.నార్కే





# గురుకృపాలహరి

"భక్తులకు ఐహికంగాను, ఆముష్మికంగాను లాభం చేకూర్చడానికే మహాత్ములున్నది" అన్నారు శ్రీసాయిబాబా. "స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం" - "భక్తుల ఇహపర ఇచ్ఛలను తీర్చడానికే దైవం మానుష రూపంలో దర్శనమిస్తున్నారు" అంటారు శ్రీఉపాసనీ. "భారతదేశ చరిత్రలో జగత్తును ఉర్రూతలూగింపగలిగిన ఆధ్యాత్మిక మహాపురుషులు లేని యుగం ఎన్నడూ లేదని ఎలుగెత్తి చాటడానికి నేను ఎంతో ఆనందిస్తున్నాను"అంటారు స్వామివివేకానంద. వివేకానందులవాణిలో ఎట్టి అతిశయోక్తి లేదు. ప్రపంచ చరిత్రలో కొన్ని దేశాలు భౌతికవాదానికి, మరికొన్ని వైజ్ఞానికానికి, ఇంకొన్ని యుద్ధ పరికరాలకు, లెక్కలేనన్ని మారణహోమానికి ఆలవాలమవుతున్న అన్ని సమయాలలోనూ భారతావని మాత్రం మహాత్ములకు, మహాత్ముల బోధకు కేంద్ర బిందువవుతూ జగత్ హితానికి పాటుపడుతోంది. మహాత్ముల బాట చాలా సులభం, సరళం. పోతనామాత్యుడు అన్నట్లు "శ్రీకైవల్య పదంబు చేరుటకై చింతించెదన్" మనిషి విశ్వసించినది దైవమవ్వనివ్వండి, గురువవ్వనివ్వండి - మహాత్ములు చేసిన మేలు "సదా ఆ చరణ చింతన"ను మనిషిలో కలిగించడం. వారి కరుణార్ద్ర దృక్కులతో ప్రతి మనిషిలోనూ భగవంతుని ఉనికిని తెలుసుకోవాలన్న జిజ్ఞాసా బీజాన్ని నాటడం. నాటుకున్న ఆ విత్తనాలకు వారి స్వానుభవాలనే సుజలాలను పోసి మొక్క నిలిచేవరకు 'పాదు'కొల్పడం. వారి అనుగ్రహభాషణాలనే అవ్యాజ ప్రేమను 'సత్సంగ'మనే కంచెగా కట్టి ఆ మొక్కలు ప్రేళ్ళూనుకునేలా ఆశీర్వదించడం. తద్వారా 'గురుహరి' చరణాలను చేరుటకై చింతించే (ఆలోచించే) పరిణతిని ప్రసాదించడం. ఇలా మౌలికమైన మార్పును మనిషిలో తీసుకువచ్చే కార్యాన్నే వారి అవతార కార్యంగా స్వీకరించారు. 'వ్యక్తి'లో రాలేని మార్పు ఎన్నటికీ వ్యవస్థలో రాలేదు. 'వ్యష్టి' నుండి 'సమిష్టి' వైపుగా సాగే పయనం యొక్క పునాదులు ఎన్నడూ దృఢంగానే ఉంటాయి. జగద్గురుచంద్రులు సదా వ్యక్తి శ్రేయస్సుకై తపిస్తున్నా, జాతిహితానికి మాత్రం తమ అంతరంగంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చేవారు. తామరాకు మీద నీటిబొట్టువలే తమంతట తాముగా సామాజిక, రాజకీయ రంగాలపట్ల ఆసక్తి చూపకపోయినా, ప్రకృతితో తాదాత్మ్యమయిన వారి సంకల్పం పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కొన్నట్లు ఎందరినో ఆకర్షించి జనావళికి శ్రేయోమార్గం చూపేవి. అలా పరమాచార్యుల చరణ కమలాల



మన జీవితమనే గ్రంథాన్ని అర్థవంతంగా, రసవత్తరంగా చదువుకునేందుకు అవసరమైన అంశాలపై బాబా చెప్పక విడచిన విషయం లేదు! శ్రీసాయిబోధ 'సమగ్రమైనదే'. మన అవగాహనే సమగ్రం కావలసి ఉంది!



చెంత చేరిన వారే పాల్‌బ్రంటన్. పాల్‌బ్రంటన్‌కు వ్యక్తిగతంగా స్వామివారి ఆశ్రయం సాంత్వనను చేకూర్చడమే కాక, తనకు సద్గురుస్థానాన్ని నిర్దేశనం చేసింది. భావితరాలకు మార్గం చూపడానికా అన్నట్లు పాల్‌బ్రంటన్ అనుభవం, స్వామివారితో సంభాషణ కలకాలం చరిత్రలో నిలిచిపోయింది. కొన్ని దశాబ్దాల క్రితం ఈ సంబాషణ 'విశాఖ'గారిచే ఆంధ్రీకరించబడింది. సరళమైన, స్పష్టమైన అనువాదాన్ని మరల చేయ సాహసించక యధాతథంగా పాఠకులకు అందిస్తున్నాము, అవధరించండి.

"ప్రపంచంలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఎప్పుడు మళ్ళా కుదుటబడతాయమని మీరు అనుకుంటున్నారు" అని అడిగారు. "ప్రపంచములో మార్పు అంత సులభంగా రాదు. దానికి కొంత వ్యవధి అవసరం. దేశాలు మారణాయుధముల కోసం ప్రతి సంవత్సరం కోట్ల కొలది ఖర్చు పెడుతున్న కాలంలో అభివృద్ధి ఎలా సాధ్యం?" "కానీ నిరాయుధీకరణ గూర్చిన మాటలు కూడా ఈ రోజుల్లో వినవస్తున్నవి. దాని ప్రభావం ప్రపంచ పరిస్థితులపై ఉంటుంది కదా!" "యుద్ధ నౌకలు భగ్నం చేసినా, మారణాయుధాలు తుప్పు పట్టినా ప్రజలు ఆయుధాలు లేవు కదా అని ఊరుకోరు. కఱ్ఱల సాయంతోనైనా యుద్ధం చేస్తారు. మారవలసింది మనస్తత్వం. ఆయుధ పరికరాలు కాదు. దేశాల మధ్య, జాతుల మధ్య పరస్పర సౌహార్ద్రం నెలకొల్పాలి. ఆధ్యాత్మిక దృక్పథంతో దేశాల మధ్యన, దేశంలో కూడా సమత్వం సాధించాలి. అటువంటి పరిస్థితులు ఏర్పడితే కాని, శాంతి సౌభాగ్యాలు రావు."

"ఆ స్థితి చాలదవ్వులో ఉన్నట్లు కనిపిస్తుంది. మరి వేరే విమోచన ఏదీ లేదా?"

"భగవంతుడు ఒకడు ఉన్నాడు కదా!"

"భగవంతుడే ఉంటే ఆయన చాలా దూరంలో ఉన్నట్లున్నది"

"భగవంతునికి మానవాళిపై ప్రేమ ఎన్నడూ ఉంటుంది"

"ఈ విపత్కర పరిస్థితులను చూస్తే, భగవంతుని ప్రేమకు బదులు ఆయన నిరాదరణే నాకు కనిపిస్తుంది" అని బ్రంటన్ అసహనంగా అన్నారు. తర్వాత తన తొందరపాటుకు నొచ్చుకున్నారు. స్వామి వింతగా చూస్తూ,



మనం బాబాకు చెందిన వారమనే బాంధవ్య భావనతో ఆయన ప్రేమను అనుభూతి చెందడమే నిజమైన కృతజ్ఞత. ఎవరో చెప్పినట్లు గుర్తు. "ఎవరికైనా వారిపట్ల శ్రద్ధను చూపించడం కన్నా ఇవ్వగలిగిన గొప్ప బహుమతి అంటూ ఏమీ ఉండదు" అని. కాబట్టి బాబాకు మీ శ్రద్ధను ఇవ్వండి. అది ఆయనకు కృతజ్ఞత తెలియచేయడమే.





ఏరుకోవడానికా? సద్గురువును తెలుసుకో!" అని శ్రీసాయి ఆదేశిస్తూ "భగవంతుని చేరుటకు అనేక మార్గాలున్నాయి. అందులో ప్రయాసకరమైనవి కొన్ని. మార్గదర్శకుడు (సద్గురువు) తోడుంటే ప్రయాస లేక, మార్గం సుగమమై తిన్నగా గమ్యాన్ని చేరవచ్చు" అని సద్గురువు ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

మహా మహితాత్ముడైన సాయిలో సదా తాదాత్మ్యం చెందియుండి కూడా మనలో ఒకరిగా ఉంటూ, మన వ్యథలకు స్పందించి, సమస్యలను పరిష్కరిస్తూ ప్రాపంచిక వ్యామోహాల నుండి మనకు తెలియకుండానే బయటకు పడవేసి, మనలోని మహిషతత్త్వాన్ని, మూఢత్వాన్ని రూపుమాపి సంస్కరిస్తూ, సంస్కార పరిణతినిచ్చి, మన పరిణతి, స్థితిని అర్థం చేసుకొని తగిన విధంగా బోధిస్తూ, 'సాయి' అనే ఆనంద దరిని – గమ్యాన్ని చేరుస్తున్న శ్రీబాబూజీ పట్ల అనుభవాలే ప్రమాణంగా ఎందరో సాయిభక్తుల్లో నెలకొన్న భావం బాబా తన భక్తులకు ప్రసాదించిన మార్గదర్శి, సద్గురువు – శ్రీబాబూజీ అని.

"సద్గురువు చూపిన బాటను వదలక, చెప్పిన మాటను మరువక, ఆయన నిర్దేశించిన ఆశయసిద్ధికి, నెలకొల్పిన ఆదర్శానికి అంకితమై, తనకు శ్రేయోదాయకమైన మార్గంలో నడుస్తూ, సాధ్యమయితే తన సాటివారిని నడిపింప చేయగలవాడే సద్భక్తుడు. అదే సద్గురువు పట్ల భక్తికి, ప్రేమకు గుర్తు!" అంటారు శ్రీబాబూజీ. "లక్షలాదిమందిని శుభ్రమార్గాన నడిపించి, చివరికంటా గమ్యం చేరుస్తాను" అన్న బాబా చూపిన శుభ్రమార్గంలో పయనిస్తూ, సాటివారికి ఆ మార్గాన్ని చూపి చేయి పట్టి నడిపించిన సద్గురువు– శ్రీబాబూజీ.

బాబా దృష్టిలో కోరికలన్నీ సమానమే. "నా భక్తులు అడిగినవన్నీ నేను ఇస్తాను. నేను ఇవ్వదలచింది వారడిగేంతవరకు!" అన్నారు బాబా. బాబా ఇవ్వదలచుకున్నదేమిటో ఎప్పుడూ చెప్పలేదు. బాబా కేవలం అంతవరకు మాత్రమే చెప్పారు. చాలామంది బాబా వద్దకు రకరకాల కోరికలతో వచ్చారు. ఆయన దృష్టిలో అన్ని కోరికలూ సమానమే. ఒకటి ఎక్కువని, ఒకటి తక్కువని తారతమ్యాలేవీ లేవు ఆయన ప్రతి ఒక్కరి స్థాయికి దిగి వచ్చి వారి వారి స్థాయిలలో వారి కోరికలను నెరవేర్చి, చేయి పట్టుకుని ముందుకు నడిపించి తమ స్థాయికి తీసుకువెళతారు– అని బాబా పథంలో కోరికలు



జీవులను కష్టాల కడలి నుండి ఆనందపు అంచులకు చేర్చే అద్భుత నావ శ్రీసాయినాథుడు. శ్రీసాయి ప్రతి చర్య శరణాగతి పథమనే 'శుభ్రమార్గం'లో మనకు నడకలు నేర్పే పాఠాలు.



(అంటే జాగ్రత్త కలిగి) ఉండటమే జాగరణ అంటే. యోగ సాంప్రదాయంలో నిద్రను నియమించే సాధనలకు, కాలాంతరంలో కలిగిన వికృత రూపమే మనం ఈనాడు చూస్తున్న, చేస్తున్న జాగరణలు" అని వివరించి– ఆచారాల అంతరార్థం విస్మరించి ఆచారాలు అపచారమైన వైనాన్ని తెలిపారు. ఆధ్యాత్మిక పదాల వాడుకలో మనకుండే 'భావ దారిద్ర్యాన్ని' పోగొట్టి, సుసంపన్నం చేశారు శ్రీబాబూజీ.

**సద్గురువు ఆవశ్యకత :** మన జీవితాలో ఎన్నో కోరికలు, సమస్యలు, అవసరాలు. అవి తీరితే కలిగేది 'ఆనందం'. ఆధ్యాత్మిక అనుభవాలు సిద్ధిస్తే కలిగేది– సచ్చిదానందం. ఈ ప్రాపంచిక, పారమార్థిక పరమావధియైన 'ఆనందం' కోసం దైవాన్ని ఆశ్రయిస్తాం. ఇలా ఆశ్రయించినవారికి బాబా ఇచ్చిన అభయం 'నన్నాశ్రయించిన వారికి నా సమాధి సమాధానమిస్తుంది' అని. సమాధానమిచ్చే సమాధి నుండి కూడా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఎందరినో అనుగ్రహించి, అనుభవాలనిచ్చి నిదర్శనాలు చూపారు శ్రీసాయిబాబా. అయితే అనుగ్రహాన్ని చవిచూసిన వారెందరు ఆ ఆనందస్వరూపుని బాటను అనుసరించి పయనిస్తున్నారు? సమాధి ఇచ్చే సమాధానం వినే పరిణితి, సామర్థ్యం ఎందరిలో ఉంది? సాయి నిజతత్త్వ అవగాహన లేమి వల్ల – తిరిగి ఎందరో సమస్యల కోరల్లో చిక్కుకొని సతమతమవుతుంటారు. అంధవిశ్వాసాలు, మూఢాచార, అహంకార పొరలు హృదయాలను కమ్మి, సాయి అనుగ్రహాన్ని అడ్డుకొంటున్న దుస్థితిలో మరెందరో అజ్ఞాన అగాధాల్లో కూరుకుపోతుంటారు. జీవన్మరణ సమస్యలతో కొందరు తమ ప్రారబ్ధం ఇంతేనేమోనని సరిపుచ్చుకొని, బాధాతప్త హృదయులై కుమిలిపోతుంటారు. తమకేమి కావాలో తమకే తెలియని సందిగ్ధావస్థలో, కోరికల యంత్రమైన మనస్సుతో సమాధానపడలేక, సాయి ఇచ్చే దివ్యసందేశాన్ని వినలేని స్థితిలో మరికొందరు కొట్టుమిట్టాడుతుంటారు. అసంపూర్ణంగా, అస్పష్టంగా ఉన్న భావాలతో సాధకులు, యాంత్రికంగా మారిన ఆధ్యాత్మిక పయనంలో, గతి తప్పిన సాధనా పథంలో గమ్యం తెలియని పయనం సాగిస్తూ దురవస్థకు లోనవుతుంటారు. సాయి నిజతత్త్వాన్వేషణలో నిక్షిప్తంగా ఉన్న రహస్యాల శోధన సమయంలో, జిజ్ఞాసువుల మదిలో కమ్ముకున్న సందేహాల చీకట్లో ముందుకు సాగని అన్వేషణతో, ఫలితమివ్వని ప్రయత్నాలతో విఫలురై వికలమవుతుంటారు.

సాయి నిజతత్త్వ లేమి వల్ల కొట్టుమిట్టాడే వీరందరికీ సమాధానంగా "ఎందుకొచ్చావ్! పిడకలు



పరిపూర్ణ దివ్యత్వం ధరించిన మానుష రూపమే - శ్రీసాయిబాబా! అవధులు లేని దైవశక్తి పాంచభౌతిక దేహం యొక్క పరిధులలో ఎంతవరకు ప్రకటం కాగలదోనన్న దానికి అవధియే శ్రీసాయి మహిమ.







***"సహనశీలి దృష్టి ఎప్పుడూ గంభీరంగా ఉంటుంది. మానవులను నిమిత్తమాత్రంగా చేసుకొని భగవంతుడు సకాలంలో తన కార్యాలను చక్కదిద్దుతూ ఉంటాడు. దేశాల మధ్య ఉన్న సంక్షోభం, ప్రజలలోని నైతికపతనం, కోట్లాదిజనుల ఆర్తనాదం, అన్నీ కలసి ఒక మహాత్ముని రాకకు కారణం అవుతుంది. ప్రతి శతాబ్దంలోనూ ఎవరో ఒకరు మహానుభావులు పుడుతూనే ఉంటారు. ఆధ్యాత్మిక పతనం ఎంతెంత గొప్పగా ఉంటుందో, అంత గొప్ప మహాత్ముడు దానిని ప్రతిఘటించడానికి జన్మిస్తూ ఉంటాడు".***

'అయితే మన కాలంలో కూడా అలాంటి మహాత్ముడు ఉదయిస్తాడంటారా?'

'ఆ! మనం ఉన్న శతాబ్దంలో ఇప్పుడున్న చీకటిని తొలగించడానికి ఒక కారణజన్ముడి అవసరం ఎంతైనా ఉన్నది'. అంటే మీ అభిప్రాయంలో మనుష్యుడు అత్యంత పతనావస్థకు వచ్చినాడనియా?

'లేదు, నేను ఆ విధంగా అనుకోవడం లేదు, ప్రతి జీవిలోనూ, ఆత్మపదార్థం ఒకటి ఉన్నది. అది కట్టకడపట జీవిని భగవంతుని వద్దకు తిరిగి తీసుకొని వస్తుంది'.

'మా పాశ్చాత్య దేశాలలో మనుష్యులను చూస్తే, వాళ్ళ హృదయసీమలలో భగవంతుడు కాదు క్రూర పిశాచం ఉన్నట్లు అనిపిస్తుంది'.

'మనం మనుష్యులను దూషించి ప్రయోజనం లేదు. వాళ్ళ పరిసరాలను, వాతావరణమునూ అర్థం చేసుకోవాలి. ప్రజలు పరిసరాలకు లోబడి వ్యక్తిగతంగా ఉన్న మంచిని మరచిపోయి దుర్మార్గంలో పడిపోతున్నారు. ఈ విషయం ప్రాచ్య ప్రతీచీదేశాలకు రెంటికీ అనువర్తిస్తుంది. సమాజానికి మనం ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని గుర్తుకు తేవాలి. ఆర్థిక సంపద ఒక్కటే చాలదు. దానికి తోడుగా ఆధ్యాత్మిక సంపదా ఉండాలి. ఈ రెండింటి సమన్వయం సాధిస్తే కాని, లోకానికి ముక్తి లేదు. కాలు జారినపుడంతా మళ్ళా మనం లేచి తిరుగుతున్నాం. అదే విధంగా ఈ పతితావస్థ కూడా అదృశ్యమై ఒక ఉన్నతస్థితి రావడానికి ఆస్పదం ఉన్నది.'

'అంటే మీరు లోక వ్యవహారంలో కూడా ఆధ్యాత్మిక సూక్తులను ప్రవేశపెట్టాలని అంటారా?' 'ఔను, అది ఆచరణీయమే. లోక వ్యవహారంలో ధర్మనిష్ఠ ఏర్పడితే అది బహుజనహితంగానూ, బహుజనసుఖంగానూ ఉంటుంది. భారతదేశంలో రాచకీయాలలో కూడా మహాత్ముల సలహాలను తీసుకునే ఆచారం ఉన్నది. ప్రపంచంలో అన్ని దేశాలవారూ ఈ ఆచారాన్ని పాటించగలిగితే శాంతి



బాబా మీ వాడన్న నమ్మకము, నీవు బాబాకు చెందిన వాడవన్న అనన్యత్వము ఉన్న రాజసం ఉండాలి. తమకేది మంచిదో అది బాబా తప్పక చేస్తారనే విశ్వాసం సాధనాపథంలో ప్రథమ సోపానం.



సౌఖ్యములకు కొదవ ఉండదు.

'మీరు ఈ పీఠానికి వచ్చి ఎన్నేళ్ళు అయినది?'

'నేను ఈ పీఠానికి 1907లో వచ్చాను. అప్పుడు నాకు పం(డెండేళ్ళు. తర్వాత నాలుగేళ్ళు ధ్యానంలోనూ, విద్యాభ్యాసంలోనూ కావేరీతీరంలో ఒక గ్రామంలో గడిపాను. అటు తర్వాతనే, మఠ నిర్వహణ కార్యంలో నేను ప్రవేశించాను. 1918లో నేపాల్ మహరాజావారు తమ దేశానికి రమ్మని ఆహ్వానించారు. తర్వాత ఉత్తరదిశగా మేము ప్రయాణం చేశాము. కాలినడకన రోజూ ఎక్కువ దూరం పోవడానికి వీలు లేదు. ఈ ప్రయాణం కొన్ని సంవత్సరాల కాలం పట్టింది. దారిలో ఒక్కొక్క గ్రామంలోనూ విడిది చేయాలి. ఎవరన్నా ఆహ్వానిస్తే వారి కోరిక త్రోసివేయడానికి వీలులేదు. స్థానిక ఆలయంలో ప్రవచనం చేయవలసి వస్తుంది ప్రజల కోరికపై".

"నేను నిజమైన యోగిని దర్శించాలని ఉత్సాహపడుతున్నాను. నేను చూచినవారంతా మాట్లాడేవారే. వారి యోగసిద్ధి ప్రత్యక్షముగా కనబడటం లేదు. ఈ నా కోరిక ఏమన్నా విపరీతమా?" స్వాములవారు ప్రశాంతంగా బ్రంటన్‌వైపు చూచి, తమ చుబుకమును వ్రేళ్ళతో తడుపుతూ ఇలా అన్నారు "నిజమైన యోగంలో ప్రవేశం మీరు వాంఛిస్తున్నారంటే అదేమీ విపరీతమైన కోరిక కాదు. మీ భావశుద్ధే మీకు సహాయకారి అవుతుంది. మీ వాంఛితార్థాన్ని నేను చూడగలుగుతున్నాను. మీలో ఒక జ్యోతి వెలగడానికి ప్రారంభించింది. ఆ జ్యోతియే మీరు కోరిన చోటుకు మిమ్ములను తీసుకువెళ్ళగలదు". "అయితే మీరు ఈ విషయంగా ఏమి సలహా ఇస్తారు?" "మీ యాత్రలన్నీ పూర్తి చేయండి. మీ యాత్రలలో చూచిన మహాత్ములలో మీకు నచ్చిన వారిని ఎన్నుకోండి. ఆయనవద్దకు వెళితే, ఆయన మీకు తప్పక ఉపదేశం చేస్తాడు." "ఒకవేళ నాకు ఎవరూ నచ్చకపోతే? అప్పుడు ఏమి చేయమంటారు?" "అప్పుడు ఏకాంతిక భక్తిని చేయాలి. దేవుడే కావలసిన ఉపదేశమిస్తాడు. క్రమంగా ధ్యానం అలవాటు చేసుకోండి. ఉత్తమ విషయాలను, అనురాగంతో భావన చేయండి. తరచూ ఆత్మ విషయమై చింతన చేయండి. ఈ ఆత్మచింతన, ఆత్మను దాపులోనికి తెస్తుంది. ఉదయం లేవగానే ధ్యానం చేయడం మంచిది. తర్వాత సాయం సమయం అనుకూలమైన కాలం. అప్పుడు లోకం ప్రశాంతంగా ఉంటుంది. ధ్యాననిరోధములైన విషయములు ఆ కాలంలో తక్కువ". **(సశేషం)** **– గురుకృప**



**మనం ఇక్కడకు ఎందుకు వచ్చాం అని చెబుతున్నామో దానికి తగినట్లుగా మన ఆచరణ ఉందా? మనం ఇక్కడ ఎందుకు ఉన్నాం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవడానికి ప్రయత్నించండి. మనం ఏం పొందుతున్నాం?**





భగవంతునికే సమర్పించి, మీరు నిజంగా అనుగ్రహింపబడేలా చూస్తాను" అన్నారు బాబా. తన బిడ్డ జాతకం సరిగా లేదని ఆవేదన పడుతున్న సావిత్రీబాయి తెండూల్కర్‌తో "జన్మ కుండలిని చుట్టచుట్టి అవతలపారేయ్! జాతకాలు చూడొద్దు! సాముద్రికాన్ని నమ్మొద్దు! నాపై విశ్వాసముంచు!" అని బాబా అన్నారు. "ద్వారకామాయి బిడ్డలను గ్రహాలేం చెయ్యగలవు?" అని మరో భక్తునికి అభయమిచ్చారు. "సద్గురువు మన భూత భవిష్యద్వర్తమానాలు తెలిసిన త్రికాలజ్ఞులు. మన శ్రేయస్సు కోసం అవసరమైతే 'విధి'నే మార్చగల సమర్థులనే విశ్వాసం బాబా యొక్క లీలల వల్ల భక్తునికి కలుగుతుంది" అని సద్గురు సర్వశక్తిమత్వాన్ని శ్రీబాబూజీ ఎరుకపరిచారు. ఏది మొదలు పెడుతున్నా, ఎక్కడకు వెళుతున్నా మంచి, చెడు సమయాలను చూడడంలాంటి అంధవిశ్వాసాలకు బానిసైన భక్తునితో, ప్రతి రోజూ, ప్రతి క్షణం బాబా అనుగ్రహ ప్రసాదమే. ప్రతి దినం శుభప్రదమేనని మనలోని ఇలాంటి మూఢనమ్మకాలే అనుగ్రహాన్ని గుర్తించడానికి అవరోధాలవుతాయన్నారు.

సాయిప్రీతి కోసం, సాయి పేరు మీద ఉపవాసం ఉంటున్నామని కొందరు భక్తులు అనడాన్ని తరచుగా వింటుంటాం. నిజానికి బాబా ఏమి చెప్పారో వివరిస్తూ, "సాయి దగ్గర మూడు రోజులు ఉపవాస దీక్ష చేయాలని నిర్ణయించుకున్న శ్రీమతి గోఖలేను ఉద్దేశించి, 'నా బిడ్డలను నేను పస్తుండనిస్తానా? వాళ్ళు ఉపవాసం ఉంటానంటే నేను ఒప్పుకోను' అని స్పష్టం చేశారు. 'అమ్మా! ఈ ఉపస్సు (ఉపవాసం) తపస్సులతో అవసరం ఏమిటి? మనం దాదా ఇంటికి పోయి చక్కగా పూరన్ పోళీలు అవీ చేసుకొని, దాదాకు, దాదా పిల్లలకు పెట్టి మనమూ తిందాం" అన్నారు. "బాబా నిరసించిన వ్యర్థ ఆచారాల్లో ఉపవాసం ఒకటి. ఉపవాసమంటే మనస్సును, వ్యర్థమయిన విషయాలతో నింపక, ఖాళీగా ఉంచుకొని, అందులో మన ఉపాసనా దైవాన్ని ప్రతిష్ఠించుకొని, ఆయనకు అంతరంగంలో దగ్గరవడం అన్నమాట. ఉపవాసం అనే పదానికి అర్థం – 'ఉప' అంటే దగ్గరగా/సమీపంలో, వాసం అంటే ఉండటం. ఇష్టదైవానికి దగ్గర ఉండటం. కానీ ఆ అసలైన అర్థంపోయి, ఉపవాసమంటే నిరాహారంగా ఉండటంగా మారింది" అని శ్రీబాబూజీ వివరించారు. జాగరణ ప్రధానుద్దేశ్యాన్ని మరచి రాత్రిళ్ళు 'ఎలాగైనా మేలుకొని సినిమాలు చూడటంగా మారిన వైనాన్ని నిరసిస్తూ శ్రీబాబూజీ, "నిద్రను–తద్వారా మనస్సును నియమించే ప్రయత్నంలో జాగురూకులమై



**బాబాలో మొదట నన్నాకర్షించినది వారి కళ్ళు! వారి చూపు నా అణువణువులోనికి చొచ్చుకొని పోయేది. చావడిలో ఆశీనులైనప్పటి వారి రూపం నా హృదయంలో చెరగని ముద్ర వేసింది - జి.జి.నార్కే**



వ్యక్తీకరణగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

**ఆధ్యాత్మికత – నైతిక విలువలు :** 'నైతిక విలువలు లేని ఆధ్యాత్మికత వట్టి బూటకం' అంటారు శ్రీబాబూజీ. శ్రీబాబూజీ జీవితం, ఆచరణ, ప్రబోధం నైతికవిలువలకు నిలువుటద్దం పడతాయి. సమాజంలోని శాంతి భద్రత, సుస్థిరతలకు, నైతికవిలువలకు అవినాభావ సంబంధం ఉందని శ్రీబాబూజీ నొక్కి చెప్పారు. దుర్మార్గం, అవినీతి, అసత్యం, మోసం, దౌర్జన్యం, హింస, పరనింద, స్వార్థం పెచ్చరిల్లుతున్న నేటి సభ్య సమాజంలో వీటన్నింటినీ చూస్తూ నేనెందుకు ఓ మంచి వ్యక్తిగా నీతికి, ధర్మానికి కట్టుబడి ఉండాలని సగటు వ్యక్తి ప్రశ్నించుకునే దుస్థితి, భావాల నుండి నిబద్ధతకు కట్టుబడిన సాయి నిజతత్త్వం వైపు వారి భావాలను మలిచారు. అధర్మబద్ధమైన మహిషత్వ ఆలోచనలను, భావాలను సాయిభక్తి – వివేకం, నిష్ఠ – సబూరీలే ఆయుధాలుగా క్షాళన చేశారు. పతనమైన విలువలను పునరుద్ధరించేందుకు సాయి అగాధతత్త్వాన్ని, అవ్యాజప్రేమను ప్రజాభావవాహినిలో పరవళ్ళెత్తించారు.

**బాబా సంప్రదాయం :** "మా సంప్రదాయమే వేరు" అన్నారు బాబా. "వేరంటే, దేన్నుండి వేరు? ఈనాడు ఆధ్యాత్మికత పేరున, సనాతన సంప్రదాయం పేరున చలామణి అవుతున్న మూఢనమ్మకాలు దురాచారాలు, వ్యర్థ ఆచారకాండ నుండి వేరు", "అన్నింటికంటే భిన్నంగా అన్ని సాంప్రదాయాలలో నుండి మనం బయటకు వచ్చి, ఈ సాంప్రదాయాలకు అతీతంగా, వాటికి ఆధారంగా, వాటికి మూలంగా ఉండేటటువంటి ఆ ప్రధానసూత్రాన్ని పట్టుకోవడం. అదే నిజమైన బాబా సాంప్రదాయం. అది అన్ని సాంప్రదాయాలతోనూ కలిసి ఉంటుంది. అన్నింటికంటే భిన్నంగానూ ఉంటుంది" అని శ్రీబాబూజీ బాబా సంప్రదాయంలోని విశిష్టతను తెలిపారు. మనం ఆచరించేది ఏదైనా దాని మూలాలను తెలుసుకొని ఆచరించాలని, అది చేయకపోతే ఏమైపోతుందోనన్న భయం, గిలితోనో, లేక దైవానికి కోపమొచ్చి కీడు కలుగుతుందనే మూఢనమ్మకాలతో చేయకూడదని ఉద్బోధించారు. భగవంతుడు ఎన్నడూ కీడుచేయడు. నిన్ను నిన్నుగా ప్రేమించే దయామయుడు, ప్రేమమూర్తి. మనం చేసే ఏవేవో తంతుల వల్ల మనం అనుగ్రహాన్ని పొందలేం. మనలో ఆయన చూసేది ఆ రవ్వంత ప్రేమనే – అని మనలోని భయాన్ని శ్రీబాబూజీ పోగొట్టారు. "నేను మీరు చూపే భక్తిగౌరవాలను ఆ



**సృష్టిలోని ప్రతి కదలిక శ్రీసాయి సంకల్పంలో భాగమనే ఎఱుకతో బాబా చేతికి తమ "జీవితపు పగ్గాలను అప్పగించి నిశ్చింతగా ఉండటమే" శ్రీసాయియోగంలోని ప్రధాన అంశం. ఈ శరణాగతి పథాన్నే శ్రీసాయి తమ వివిధ లీలల ద్వారా బోధించినది.**





## అనంతమైన శ్రీసాయి ప్రకృతి - ధరించే శరశ్చంద్రుని ఆకృతి

శ్రీసాయిబాబా అవతరణం ఓ మహాద్భుతం. "నా ఆజ్ఞ లేక ఆకైనా కదలదు", "నీవు చూసేదంతా కలిపి నేనే! నేను సర్వత్రా ఉన్నాను!", "అన్నీ నావే. అందరికీ అన్నీ ఇచ్చేది నేనే! అనుగ్రహించడమే నా అవతారకార్యం" అన్నారు శ్రీసాయిబాబా. అది కేవలం అనుగ్రహభాషణం కాదు. అదంతా బాబా అనుభవం. వారి మహోన్నత స్థితి. వారిని ఆశ్రయించిన భక్తులందరికీ ఆ భగవత్స్వరూపపు గుణగణాలైన ప్రేమ, సర్వజ్ఞత, సర్వవ్యాపకత్వం, సర్వశక్తిమత్త్వం అనుభవమవుతూనే ఉన్నాయి. అదే బాబాతత్త్వం. తత్త్వం అంటే స్వభావం, గుణగణం, నిజస్థితి. "అందరూ తాము ఒకరి నుండి ఒకరు వేరని తలుస్తారు. కానీ అది నిజం కాదు. నేను నీలో ఉన్నాను. నీవు నాలో ఉన్నావు" అనేవారు బాబా. సర్వత్రా, సర్వజీవుల్లో ఉన్నది తామేనని బాబా అనుభవపూర్వకంగా నిరూపించారు. ఏకకాలంలో ఒకవైపు సశరీరంతో ఉంటూనే మరొకవైపు సకల చరాచరసృష్టిలో నిండిన చైతన్యమై ప్రకాశించారు. ఎక్కడో ప్రాణిని కొడితే ఆ దెబ్బలను తమ శరీరం పైన చూపారు. అక్కడున్న కుక్కకు రొట్టె పెడితే తమ ఆకలి తీరిందన్నారు. అంతరంగంలో అనుకునేవన్నీ వారికి తెలుస్తుండేవి. "దోసిలిలో గోదావరి నీటిని ఉంచుకొని ప్రమాణం చేసిందెవరు?" అని ఎక్కడో జరిగిన విషయాలను గుర్తు చేసేవారు. "నిన్ను అడుగడుగునా కాపాడుతున్నాను" అని గతంలో వచ్చిన సమస్యల నుండి ఎలా కాపాడింది చెప్పేవారు. రాబోయే ఆపదను సూచిస్తూ హెచ్చరించేవారు. "ఇతనిని నాకు పరిచయం చేస్తున్నావా! ముప్పై తరాల నుండి ఇతను నాకు తెలుసు" అని పూర్వజన్మ వృత్తాంతాలను తెలిపేవారు. "నేనిక్కడ లేను! నా ముర్షద్ (గురువు) నన్ను ఈ దేహం నుండి ఏనాడో విడుదల చేశాడు" అని దేహపరిమితులకు తాము అతీతులమని చెప్పేవారు. "ఎవరినీ ఒక్క పైసా కూడా అడగవద్దు. నేను నీకు సహాయం చేస్తాను" అని తమపై భారంవేసి నిశ్చింతగా ఉండమనేవారు. వారు గద్దిస్తే ప్రకోపించిన ప్రకృతి ఆ ఆజ్ఞను శిరసావహించేది. ఎగసే మంటలు చల్లారేవి. "గంగ ఇక్కడే నా పాదాల చెంత ఉంది" అని ఆ చరణాల చెంత నుండే గంగను ఉద్భవింపజేశారు. ఈ పంచభూతాలు, విశ్వమంతా వారిలో భాగమై, వారి ఆధీనంలో ఉన్నాయని తెలిసేది. బాబా మాటంటే అది జరిగి తీరేది. వారి అభయానికి అనుగుణంగా పరిస్థితులన్నీ సానుకూలంగా మారేవి. తల్లి తన నుండి విడివడిన బిడ్డపట్ల



**ఓ నా తండ్రీ! నేను చిరకాలం నుండి కమలం దగ్గర కప్పలాగ నీ పాదాల దగ్గర ఉన్నాను. తుమ్మెద మాదిరి నీ జ్ఞాన మధువును ఆస్వాదించే భాగ్యాన్ని నాకు కలుగజేయి.**



ఎంత అప్రమత్తతో ఉంటుందో అలా తనలో భాగమైన అన్ని ప్రాణులపట్ల ఆ ప్రేమాదరణను బాబా చూపుతున్నారు. అవసరంలోనో, ఆపదలోనో ఆర్తిగా బాబాను తలచినంతనే ఎంత దూరంలో ఉన్నా తక్షణ సహాయం ఇప్పటికీ అందుతోంది. ఆ సహాయం అందివ్వడానికి బాబా రూపాలే అయిన చుట్టూ ఉన్న పరిసరాలు, మనుషులు, వస్తువులు -ఇలా ఏదైనా కావచ్చు వెనువెంటనే సమాయత్తమవుతుంటాయి. శ్రీసాయి సశరీరులుగా ఉన్నప్పుడే కాక, సమాధి అనంతరం వంద సంవత్సరాలు గడిచినా కూడా ఆ మహిమ దేశ, కాల పరిమితులకు అతీతంగా ఆశ్రయించిన వారందరికీ మరింత విస్తృతంగా ప్రకటమవుతూనే ఉంది. ఆ అనుభవాల సచ్చరిత్ర సంపుటాలై నేడు వంద సంవత్సరాల వేడుకలను జరుపుకుంటున్నాయి.

**ఆచరణ-ప్రేమకు వ్యక్తీకరణ :** మహామహిమాన్వితులైన శ్రీసాయిబాబా అంతరంగాన్ని ఆవిష్కరిస్తుంది– వారి దివ్యప్రబోధం. ఆ ప్రబోధాన్ని సరిగా అర్థం చేసుకొని ఆచరిస్తే దాని ఫలితం అత్యున్నతంగా, అసాధారణంగా ఉంటుంది. అయితే ఆ ఆచరణ ఎలా ఉండాలి? మనస్సులోని ఆలోచనలు, చెప్పే మాటలు, చేసే పనులు– వీటి మధ్య ఎటువంటి వ్యత్యాసము లేకుండా, త్రికరణ శుద్ధిగా ఆచరించాలి. ఈ మూడింటి మధ్య ఏ అంతరం లేకుండా పరిపూర్ణ సమన్వయంతో వర్ధిల్లడాన్ని శ్రీబాబూజీ జీవితాచరణలో ప్రస్ఫుటంగా చూడవచ్చును. శ్రీసాయిబాబా జీవితం, ప్రబోధం ఏ పరమ సత్యాన్ని, ధర్మాచరణను ఈ ప్రపంచానికి చాటి చెప్పాయో వాటిని జీవితపర్యంతం ఆచరించి చూపిన మహనీయులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ.

శ్రీసాయిబాబా అంతటి మహోన్నతస్థితిని పొందడం సాధ్యమేనా? దానికి మార్గం ఉందా? "ఎవరైతే సదా నన్నే స్మరిస్తూ, నా లీలలను మననం చేస్తారో వారు నేనుగా మారిపోతారు" అని ఆ స్థితిని పొందే మార్గాన్ని బాబా తెలిపారు. బాబాను ఎల్లప్పుడూ స్మరించడం ఎలా సాధ్యమౌతుంది? ఒకరిపట్ల ప్రేమ ఉన్నప్పుడు అప్రయత్నంగా మన మనసంతా వారి ఆలోచనలతో, ఆ స్మరణలో నిండి నిబిడీకృతమవుతుంది. అంతటి ప్రేమలో తనదంటూ ఏమీ ఉండదు. తన ఇష్టాయిష్టాలు, ఆలోచనలు అంటూ ఏమీ ఉండవు. ఆ అనంతమైన ప్రేమలోనే నేను, నాది అనే భావనలకు తావు లేకుండా,



**నిరంతర సాంగత్యం వలన అనుబంధం, ప్రేమ పెరుగుతాయి. మీకు అనుభవమైన ప్రేమను ఆ మిణుకు మిణుకుమనే చిన్న దీపం లాంటి ప్రేమను నిలుపుకోవడానికి నిరంతర సాంగత్యం అవసరం. మీరు చాలా రకాలుగా ఆ సాంగత్యంలో ఉండవచ్చు.**





***(15వ పేజీ తరువాత)*** చేసే సత్సంగాన్ని అంటిపెట్టుకోమంటారు శ్రీబాబూజీ. "పని చెయ్యి, భగవంతుని నామం ఉచ్చరించు, సద్గ్రంథాలు చదువు" అన్న బాబా ప్రబోధానికి ఆచరణాత్మక రూపునిస్తూ, బాబా పట్ల ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి, ఆ ప్రేమను అనుభవించడానికి సత్సంగం, నామస్మరణ, పారాయణ– సాధనామార్గాలను ఆచరించి, అనుసరింపజేశారు. తమ జీవనోపాధికి ఎవరిపై ఆధారపడకుండా జీవించారు శ్రీబాబూజీ. "ఎవరితో పోటీపడవద్దు. ఎవరినీ నిందించవద్దు. ఎవరిని గూర్చి చెడుగా మాట్లాడవద్దు" అన్నారు బాబా. దీనికంతటికీ మూలమైన అసూయాద్వేషాలు తదితర మనోవికారాలు మనస్సులో తళుక్కుమన్న ప్రతిసారీ వాటిని గుర్తిస్తూ పోతే క్రమంగా ఆ వికారాలు అంతరిస్తాయని సుబోధించారు. "రుచులకు పోవద్దు!" అన్నారు బాబా. తెచ్చిన భిక్షనంతా కలిపి, అక్కడున్న ప్రాణులకు పెట్టి, మిగిలినది బాబా తినేవారు. మనం తినే ఆహారాన్ని మొదట బాబాకు నైవేద్యంగా సమర్పించిన తర్వాత మనం భుజిస్తే మన మనస్సుపై పట్టు వస్తుందంటారు శ్రీబాబూజీ. వారు అది ఒక నియమంగా కాక, బాబా పట్ల ప్రేమకు వ్యక్తీకరణగా చేసేవారు. ఒకటి రెండు పదార్థాలతోనే ఆహారాన్ని తీసుకొనేవారు. "నీవేదైనా చేయడానికి ఒప్పుకుంటే దానిని పరిపూర్ణంగా చెయ్యి" అనేవారు బాబా. శ్రీబాబూజీ చేసే ప్రతి పనిలో ఆ పరిపూర్ణత కనిపిస్తుంది. 'సాయిపథం' మాసపత్రికను నిర్వహిస్తున్నప్పుడు అంతా తామై ఎంతో శ్రద్ధగా చేసేవారు. సాయి చరిత్రకు సంబంధించిన పరిశోధనైనా, బాబా ఫోటోకు రూపుదిద్దడమైనా– అది ఏదైనా ఎటువంటి నిర్లక్ష్యానికి, అశ్రద్ధకు ఆస్కారం లేకుండా, పనిని మధ్యలో వదలకుండా పరిపూర్ణంగా చేసేవారు. "పరనింద చేయకు" అన్నారు బాబా. "ఆకలిగొన్న వారికి అన్నం, గుడ్డలు లేనివారికి గుడ్డలు ఇవ్వు! భగవంతుడు సంప్రీతుడవుతాడు!" అన్నారు బాబా. ఒక్కపూట భోజనం పెట్టగానే సరిపోదని, వారికి అన్నం దొరికే మార్గాన్ని జీవనోపాధిని చూపాలని చెప్పి, అవసరార్థులకు తగిన అవకాశాలను కల్పించడమో, చూపడమో చేశారు. "మనము ఎవరి కష్టాన్ని ఉచితంగా పొందకూడదు" అని బాబా ఇతోధికంగా చెల్లించేవారు. బాబా కార్యక్రమం కదా ఉచితంగా చేయమనో, తగ్గింపు ఇవ్వమనో అడగ వద్దని, మొదట అడిగిన దానికంటే ఇంకొంత కలిపి పదో, వందో ఎక్కువగానే ఇవ్వమని శ్రీబాబూజీ చెప్పేవారు. ఇలా శ్రీబాబూజీ ఆచరణంతా బాబా ప్రబోధానుసారంగా, బాబా పట్ల ప్రేమకు ఒక



**తమ అణువణువునా ఆధ్యాత్మిక శక్తిని వెదజల్లిన శ్రీసాయివంటి మహితమూర్తితో తమను తాము ఏ విధంగా ముడివేసుకున్నా, అది కడకు వారి ఆత్మోద్ధరణకు ఊతమయ్యే ఆధ్యాత్మిక బంధం కాక తప్పదు.**



ఏదేమైనా ముందు ప్రస్తుతాన్ని గురించి ఆలోచిద్దాం. (గురువుగారు నవ్వుతూ) ఒకవేళ మనము ఈ అన్ని రూపాలు అశాశ్వతమని, ఏ రూపమైనా కాస్త ముందు వెనుకగా మాయమవుతుంది అని తెలుసుకుంటే, దీని నుండి (ఆ ఎరుకవల్ల) ఆ రూపం రూపాతీతస్థితికి ఒక సాధనం మాత్రమేనని మనం రూపం యొక్క విలువను అవగతం చేసుకోగలం అందుకే నేను, కిటికీ ఫ్రేమ్‌ని చూడకండి, కిటికీని చూడండని కిటికీని ఉదాహరణగా చెప్తాను.

**భక్తుడు :** కానీ మనకు తొలుత ఫ్రేమ్ మీద దృష్టి పెట్టాల్సిన అవసరముంది కదా గురువుగారూ!

**గురువుగారు :** మొదట అది ఫ్రేమ్‌తోనే ప్రారంభమవుతుంది. కానీ మీరు అక్కడే ఆగిపోవద్దు. ఊరికే ఇంకా ఇంకా అలా కిటికీ ఫ్రేమ్ ద్వారా చూడండి. అలా చేస్తే అదే మిమ్మల్ని కిటికీ అవతలకు తీసుకొని వెళుతుంది.

**భక్తుడు :** కానీ ఒకవేళ ఫ్రేమ్‌తో మేము ఆనందంగా ఉంటే...?

**గురువుగారు :** అయితే ఫ్రేమ్‌తోనే సంతోషపడండి.

**భక్తుడు :** గురువుగారూ! ఆధ్యాత్మికతలో సాధారణంగా సాకారానికంటే నిరాకారానికి ప్రాముఖ్యత ఉంటుంది ఎందుకు?

**గురువుగారు :** కారణమేమీ లేదు, రూపం కూడా అంతే విలువైనది, ముఖ్యమైనది. కాదని ఎవరన్నారు? ఇప్పటికీ నేను బాబాని పూజిస్తాను. ఆయన రూపాన్ని చింతన చేస్తాను. నాకు సాకారంతో ఎటువంటి ఇబ్బంది లేదు. అలాగే నిరాకారంతో కూడా లేదు (గురువుగారు నవ్వుతూ...)

**భక్తుడు :** కానీ రూపాన్ని దాటి నిరాకారాన్ని చేరుకోవాలి అని మేమెప్పుడూ వింటుంటాం.

**గురువుగారు :** బాబా రూపం ఒక రూపమే కానీ, కానీ ఆ రూపం ఇచ్చే ఆనందం ఎప్పుడూ రూపరహితం. ఆనందానికి నీవు ఏ రూపాన్ని ఇవ్వగలవు? ఒకే సమయంలో రెండూ ఉంటాయి. నీవు బాబాకేసి చూసినపుడు నీకొచ్చే ఆనందానుభూతి రూపరహితం. బాబా కూడా అదే విషయాన్ని "నన్ను ఆనందస్వరూపంగా ధ్యానించు. నీకది సాధ్యపడకపోతే నా రూపాన్ని ధ్యానించు" అని చెప్పారు. కానీ, నీవు రూపం మీద దృష్టి నిలుపగానే మళ్ళా ఆనందాన్నే ధ్యానించడం మొదలవుతుంది (గురువుగారు నవ్వుతూ) అదే మరి బాబా అంటే.

– శరశ్చంద్రికల నుండి



సాయిఫకీరు వంటి ఫకీరు మరెక్కడా ఉండబోరు! బాబా కనుమరుగైతే ఆ తరువాత నేనూ ఎక్కువ రోజులు బ్రతకను! బాబా నా హృదయాన్ని పూర్తిగా జయించారు!

- నానావలీ







తాము ప్రేమిస్తున్న వ్యక్తి భావాలకు అనుగుణంగా, క్రమంగా ఆ వ్యక్తిలా మారిపోతుంటారు. ఆ ప్రేమిస్తున్న వ్యక్తి శ్రీసాయిబాబా అయితే బాబాలా మారిపోతారు. అలా బాబాను అనన్యంగా ప్రేమించి ప్రేమించి తాను అనే అస్తిత్వమే లేకుండా బాబాలో పరిపూర్ణంగా ఐక్యమై తాదాత్మ్యం చెందిన మహాత్ములు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ. శ్రీబాబూజీ ఆచరణంతా బాబా పట్ల తమకున్న ప్రేమకు వ్యక్తీకరణే. అది బాబా అగాధతత్త్వం గురించి పరిశోధించడం కావచ్చు, అలా తెలుసుకున్న జ్ఞానాన్ని తమ రచనల ద్వారా, సత్సంగాల ద్వారా పంచుకోవడం కావచ్చు, తోటివారి కష్టాలకు ప్రతిస్పందించడం కావచ్చు, ఒక సద్గురువై మార్గదర్శకం చేయడం కావచ్చు– ఇలా ఏది చూసుకున్నా అవన్నీ బాబా పట్ల ఉన్న ప్రేమకు వ్యక్తరూపాలే.

అంతలా బాబాను ప్రేమించేలా శ్రీబాబూజీని ప్రేరేపించిన అంశం ఏమిటి? శ్రీబాబూజీ బాల్యం నుండి మనస్సున ముసిరిన ఎన్నో సందేహాలు, ఏదో వెలితి, కొరత బాబా గురించి తెలుసుకునే కొలది వారికి అంతుచిక్కని ఆ వేదన సమసిపోయింది. బాబా పట్ల సహజాతి సహజంగా ఆకర్షితులయ్యారు. గ్రంథాలలో చెప్పబడిన సత్యాలకు పరిపూర్ణ రూపంగా, అవ్యాజమైన ప్రేమకు ప్రతిరూపంగా బాబా కనిపించారు. "నేను బాబాకు చెందిన వాడిని. బాబా నా వారు" అన్న ప్రగాఢ అనుబంధం వారికి ఏర్పడింది. ఆ బంధం అనంత ప్రేమవాహినియై బాబాలో సంగమించింది.

శ్రీసాయిబాబా జీవితంలోని ప్రతి కదలికలో ఏదో పరమార్థం ఉంటుంది. వారు పలికిన ప్రతి మాట దివ్యప్రబోధమై ఓ అగాధ రహస్యం నిక్షిప్తమై ఉంటుంది. ప్రతి సంఘటనలో సాయి అనుగ్రహ లీలాప్రబోధం ఆవిష్కృతమై ఉంటుంది. "నా చర్యలు అగాధాలు. ఎవరైతే నా లీలలను మననం చేస్తూ అందులో మునిగిపోతారో వారికి జ్ఞానరత్నాలు లభిస్తాయి", "అడిగిన వారికి అడిగినంత సమృద్ధిగా ఇవ్వమని నా యజమాని నన్ను ఆదేశించాడు. కానీ నా మాటలు చెవిన పెట్టేదెవరు? నా ధనాగారపు తలుపులు బార్లా తెరిచిపెట్టి ఉంచాను. కానీ ఆ సంపదను తీసుకొని పొయ్యేవారే లేరు!" అన్నారు బాబా. ఆ అగాధచర్యలలో నిక్షిప్తమైన జ్ఞాన సంపదను సమృద్ధిగా సముపార్జించి, బాబా అగాధతత్త్వ అన్వేషణలో ముగ్ధమైన శ్రీబాబూజీ తన వ్యక్తిత్వ పరిమితులను కోల్పోయి, ఆ



మనకు నేర్చుకోవాలనే అభిలాష ఉంటే నిత్యజీవితంలోని ప్రతి సందర్భాన్ని మనం సాధనగా ఉపయోగించుకోగలం, చూడగలం. అది ప్రపంచాన్నంతా గురువులాగ భావించడం. జీవితాన్నంతా గురువుగా చూడటం. ప్రతి విషయం నుంచి, ప్రతి వ్యక్తి నుంచి నేర్చుకోవడం.



ప్రేమాస్వాదనలో లీనమై, ఆ అనంత ప్రేమలో తాదాత్మ్యం చెందారు. ఆ జ్ఞాన సాగరాన్ని మథించి సుజ్ఞాన రత్నాలను తమ రచనలు, సత్సంగాలు ద్వారా భక్తులకు పంచారు. సద్గ్రంథ పఠనం, సత్సంగ శ్రవణం ద్వారా జ్ఞానాన్ని సముపార్జించవచ్చు. అయితే కేవలం జ్ఞానం మనిషిని మహోన్నత స్థితికి చేర్చలేదు. జ్ఞానం ద్వారా తెలుసుకొన్న సత్యాన్ని ఆచరణలో పెట్టినప్పుడే ఆ జ్ఞాన సముపార్జన అర్థవంతమవుతుంది. తాను పొందిన జ్ఞాన సంపదను, ప్రేమను కేవలం, తమ ఉద్ధరణకే పరిమితం చేసుకోకుండా తోటి వారికి, సాయిభక్త ప్రపంచానికి పంచి, తాము ఆచరించడమే కాకుండా అందరిచే ఆచరింపజేశారు శ్రీబాబూజీ.

"పరిపూర్ణ దివ్యత్వం ధరించిన మానుష రూపమే-శ్రీసాయిబాబా. అవధులు లేని దైవశక్తి పాంచ భౌతికదేహ పరిధులలో ఎంత వరకు ప్రకటం కాగలదన్న దానికి అవధియే-శ్రీసాయి మహిమ" అని శ్రీసాయి దివ్యత్వ విస్తృతిని పూజ్య శ్రీబాబూజీ విశదపరిచారు. బాబాలోని దివ్యత్వం మానవత్వ పరిమళాలతో గుభాళించింది. అందరూ దూరంగా పెట్టిన కుష్టురోగిని ఆదరించి, నయం చేసి ఆ రోగి శారీరక రుగ్మతలను పోగొట్టి, సాటి వారి పట్ల కనీస మానవత్వం చూపని సమాజంలోని మానసిక రుగ్మతలను బాబా పోగొట్టారు. బాబా సచ్చరిత్రలో ప్రధానంగా కనిపించే ఒకానొక అంశం భక్తుల కష్టాలు, సమస్యలను సమసిపోయేటట్లు చేసి సాంత్వన చేకూర్చడం. శ్రీబాబూజీ జీవిత పర్యంతం ఆచరించి చూపిన ప్రధానాంశం కూడా అదే. "ఋణానుబంధాన్ని విశ్వసించు. నీ దగ్గరకు ఏ ప్రాణి వచ్చినా అలక్ష్యం చేయక ఆదరించు" అన్నారు బాబా.

బాబాతోనే తమకు ఋణమూ, అనుబంధమూ అని భావించిన శ్రీబాబూజీ, బాబాతో ఉన్న బంధాన్ని అనుసరించి తమ వద్దకు వచ్చిన సాటి భక్తులను ప్రేమతో ఆదరించారు. దుఃఖ భారంతో బరువెక్కిన మనస్సుల వ్యథను పోగొట్టి, వారికి సాయి మహిమను గురించి తెలిపి, వారి జీవితాలను సాయిపరంగా తీర్చిదిద్దారు. గురుస్థాన్‌లోనో, సమాధి మందిరంలోనో బాబాతో విన్నవించుకొంటే, సదా శ్రీసాయితో తదాత్మ్యం చెందిన స్థితిలో ఉన్న శ్రీబాబూజీ సాన్నిధ్యంలో ప్రతిస్పందన లభించేది. వారికి స్వయంగానో, ఉత్తరం ద్వారానో, ఆఖరికి చిత్రపటం దగ్గర విన్నవించుకొన్నా భక్తుల కోరికలు, అవసరాలు, సమస్యలు తీరిపోయేవి. అలా ప్రతిస్పందించడంలో ఉన్న అంతరార్థాన్ని తెలుపుతూ,



**నాతో మీకు గల అనుబంధాన్ని కేవలం ఈ అరగంటకో, అయిదు నిమిషాలకో లేదా ఓ గంటకో పరిమితం చేయకండి. దాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి ప్రయత్నించండి.**





ఒకవేళ మహాత్ముని మరణానికి సంతాపం పాటించాల్సి వస్తే అసలు ఆయన మహాత్ముడేకాదు, కారణం మహాత్ములకు మరణమంటూ ఉండదు కనుక. అందుకే దానిని వర్ధంతి అంటారు. వర్ధ అంటే పెరిగేది, విస్తరించేది, వికసించేది - పెరగడం అన్నమాట. దేహత్యాగంతో భౌతికమైన పెరుగుదల ఆగిపోవచ్చు గానీ వారి ద్వారా ప్రకటమయ్యే మహాత్మ్య ప్రభావం ఆగిపోదు (ఇంకా ఎక్కువవుతుంది). కాబట్టి వాస్తవానికి ఆయన మరణించలేదు.

**భక్తుడు :** గురువుగారూ! ఎవరైనా మరణించిన తరువాత ఎక్కడకి వెళతారు, ఏం జరుగుతుంది అని తెలుసుకోవడం సాధ్యపడుతుందా?

**గురువుగారు :** అవును, తెలుసుకోవడం సాధ్యమే.

**భక్తుడు :** మరి ఎలా తెలుసుకోగలం?

**గురువుగారు :** ఇప్పుడు ఇక్కడ ఉన్నదేదో తెలుసుకుంటే, నీ ఆత్మ గురించి ముందు తెలుసుకుంటే (అది కూడా తెలుసుకోవచ్చు). నీ ఆత్మ ఎక్కడ ఉందో నీకు తెలుసా? ఉంటే ఎక్కడ ఉంది? ఎలా ఉంది? ముందు దాని గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించు.

**భక్తుడు :** గురువుగారూ! "మీరు నన్ను ఆనందస్వరూపంగా ధ్యానించలేకపోతే నా రూపాన్ని ధ్యానించు" అని బాబా అన్నారు. రూపంతో అనుబంధం ఉన్న మాలాంటి భక్తులు వారి గురువు మహాసమాధి చెందితే తాము అనాథలమైపోయామని భావిస్తారా లేక తమ గురువు సంరక్షణలో ఉన్నామని భావిస్తారా?

**గురువుగారు :** నేను బాబా రూపంతో ఆనందానుభూతిని పొందినది ఆయన మహాసమాధి అనంతరమే.

**భక్తుడు :** కానీ మీరు బాబా సజీవ రూపాన్ని చూసి ఉంటే మీ అనుభవం ఎలా ఉండి ఉండేది?

**గురువుగారు :** అది ఇంకా గొప్పగా ఉండి ఉండేది. ఎందుకంటే అసలు బాబా భౌతికదేహం కానేకాదని తొలి సందర్భంలోనే ఒక్కసారి చూడగానే తెలుసుకోగలిగేవాడిని. నా దురదృష్టవశాత్తూ, బాబాను చూడటానికి ఆయన ఫోటో మాత్రమే ఉంది కనుక కొంతకాలంపాటు నేనాయన రూపాన్ని అంటిపెట్టుకొని ఉండవలసి వచ్చింది. కానీ ఏ క్షణాన్నైనా బాబా మనకు అదే అనుభవం ఇవ్వలేకపోతే ఆయన బాబా ఎలా అవుతారు?



**సాయిబాబాతో నాకు సామ్యమేమిటి? ఆయనెక్కడ? నేనెక్కడ? ఆయన ఆకాశమంతటి ఉన్నతుడు, నేను అధఃపాతాళాన్నంటి ఉన్న అధముణ్ణి!**

**- శ్రీ ఉపాసనీబాబా**



కనుక! ఆ స్థితి ఆయనకు సద్గురువు అనే స్థాయిని ఇస్తుంది. అక్కడ ప్రధానమైనది ఆయన రూపం కాదు, ఆయన స్థితి. అందుకనే బాబా పదేపదే “నేనీ దేహాన్ని కాదు. నేనీ రూపం మాత్రమే కాదు. ఈ శరీరం ఏదో ప్రకటమవడానికి ఒక సాధనం, ఒక సమాధి మాత్రమే” అంటుండేవారు. మనకు ఆ స్థితి ఒక స్పష్టమైన మార్గం (రూపం) ద్వారా తెలియజేస్తే గానీ బోధపడదు కనుక ఆ స్థితి సాయిబాబా రూపంగా ప్రకటమైంది.

**భక్తుడు :** గురువుగారూ! ఈ రోజు భగవాన్ రమణుల వర్ధంతి. ప్రస్తుతం ఈ రోజును ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకొంటున్నారు, మరి ఏభై సంవత్సరాల క్రితం భగవాన్ దేహాన్ని వదలిపెట్టినప్పుడు ఆయన సాన్నిధ్యాన్ని కోల్పోయిన భక్తుల పరిస్థితి ఇలా ఉండి వుండదు కదా! ఆ ప్రకారంగా ఈ రోజు ఎంత పవిత్రమైన రోజైనా, అప్పుడున్న ఆయన భక్తులకు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆయన భౌతికదేహం లేకుండా పోయినప్పుడు ఎలా ఉండివుంటుంది అని ఆలోచిస్తే, అది ఖచ్చితంగా వేదనాభరితంగానే ఉంటుంది కదా!

**గురువుగారు :** ఆయన విదేహులైన రోజు భక్తులకు ఎంతో విషాదకరమైన రోజు. అందులో సందేహం లేదు. సాధారణంగా భారతదేశంలో మహాత్ములు సమాధి చెందిన రోజును సంతాపదినంగా కాక ఉత్సవంలా జరుపుకొంటారు. ఎందుకంటే మహాత్ములకు మరణం లేదని వారికి తెలుసు. అప్పటి భక్తులకు తమ సద్గురువు భౌతికదేహంతో ఉన్నప్పుడు గల వ్యక్తిగత సాన్నిహిత్యం వల్ల ఆయన దేహత్యాగం చేసిన రోజున వారు ఎంతో బాధతో విలపించారు. అది సహజం. అది వారికి అత్యంత విషాదకరమైన రోజు. మహాత్ముల భౌతికశరీరంతో భక్తులకు గల వ్యక్తిగత సంబంధం వలన వారి భౌతిక శరీరం వెళ్ళిపోయేటప్పుడు ఎంతో హృదయవిదారకంగా ఉంటుంది. దాని స్థానంలో కాలక్రమేణా సాంప్రదాయం వస్తుంది. కనుమరుగైంది భౌతిక శరీరం మాత్రమేనని తెలుసుకొని, వారు ఆ మహాత్ముని సాన్నిధ్యాన్ని వేరే విధంగా ఇంకా ఇంకా అనుభవించగలుగుతారు.

నేను ముందు చెప్పినట్లు, ఓ మహాత్ముని మరణం – అది మరణం అని అనుకుంటే – కొంతమంది మహాత్ముల విషయంలో వారి మహిమ, వారి అవతారకార్యం యొక్క విస్తృతికి నిదర్శనం. అందువల్ల మహాత్ములు దేహత్యాగం చేసిన రోజును సంతాప దినంగా కాక ఉత్సవంలా జరుపుకుంటారు.



**“బాబా కరుణావతారుడు”. తనను ఎవరైతే అనన్యంగా చింతన చేస్తాడో, సర్వధర్మాలు తనకోసం పరిత్యజిస్తారో వారి యోగక్షేమాల బాధ్యత తాను వహిస్తానని శ్రీకృష్ణ భగవానుని హామీ. కానీ ఈ సాయి భగవానుడు ఏ షరతులు, నియమాలు విధించకుండా బేషరతుగా, ప్రజల యోగక్షేమాల బాధ్యత వహించే కరుణావతారుడు.**





“శ్రీసాయితో ఉన్న ఋణానుబంధమే మీరందరినీ నా వద్దకు రప్పిస్తున్నది. కాబట్టి నేను మిమ్మల్ని బాబా ప్రసాదంగా భావిస్తాను. మరి నేను ఒట్టి చేతులతో ఎలా పంపగలను? బాబా నాకు ఇచ్చినదేదో అది మీతో పంచుకోవడం ద్వారా శ్రీసాయితో అనుబంధం పెంచుకోగలుగుతున్నాను” అని శ్రీబాబూజీ వివరించారు.

బాబా దగ్గర ధుని ఎప్పుడూ వెలుగుతుండేది. అందుకోసం బాబానే స్వయంగా కట్టెలు కొని దానికోసం వినియోగించేవారు. కాలుతున్న కట్టెలను పాదాలతో సరిచేసేవారు. ఆ ధుని నుండి తీసిన ఊదీనే బాబా భక్తులకు ఇచ్చేవారు. ఎంతో మంది అనారోగ్యంతో బాధ పడుతున్నవారు ఈ ఊదీ వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందేవారు. బాబా మహాసమాధి చెందిన తరువాత కూడా బాబా ఊదీతో ఎంతో మంది సాంత్వన పొందుతున్నారు. బాబా తన భక్తులకు శిరిడీ వచ్చినప్పుడు లేదా తిరిగి వెళ్ళేటప్పుడు ఊదీని ప్రసాదించేవారు. శ్రీబాబూజీ తమ దగ్గరకు వచ్చిన వారికి ఊదీని ఇచ్చేవారు. దాని గురించి వివరిస్తూ, “ధుని– బాబా పాదధూళి అక్కడుంది. మిగతావన్నీ తుడిచేశారు, చిమ్మేశారు, కానీ ధుని మాత్రం అప్పటినుండీ అలాగే ఉంది. అది బాబా పాదధూళి–స్పిరిట్ కంటిన్యూ చేస్తుంది. మనం పెట్టుకునేటువంటి ఊదీ, బాబా పాదధూళి. మీరు అడిగారు, ఆ పాదధూళినే బంగారంగా ఇస్తాను. ఊదీ బాబా కృపకు గుర్తు. ఊదీ సాయి అవ్యాజ కరుణకు వాహకం. అది నా సద్గురు స్పర్శ. అదీ బాబా పట్ల, మీ పట్ల నాకున్న ప్రేమకు వ్యక్తీకరణే” అన్నారు.

సామాజిక స్పృహతో చేసే కార్యక్రమాలను ఎలాంటి భావనతో చేయాలని శ్రీబాబూజీని అడిగినప్పుడు, “మానవ సేవే మాధవ సేవ అనేది కేవలం నినాదం కారాదు. అది ఒక అనుభవంగా వ్యక్తం కావాలి. అంటే–సాటివారు కూడా సర్వత్రా ఉన్న శ్రీసాయి రూపాలే అన్న ఎరుక మనలో స్థిరం కావాలి. మనం చేసే సేవ సాటివారిని ఉద్ధరిస్తున్నామన్న భావనతో కాకుండా బాబా పట్ల ఉన్న ప్రేమకు వ్యక్తీకరణ అన్న భావంతో చేయాలి. అది మనలను మనం ఉద్ధరించుకోవడంలో భాగమే” అని విశదపరిచారు.

“సత్యాన్ని అంటిపెట్టుకో” అన్నారు బాబా. సత్యం పట్ల మనలో జిజ్ఞాసను, అనురక్తిని కలిగించి, ఆ సత్యతత్త్వాన్ని మనకు అవగాహనకు తెచ్చి, సత్యాన్ని అంటిపెట్టుకొనేలా ***(తరువాయి21వ పేజీలో)***



**తాము ప్రత్యేకించి ఏ ఒక్క మతానికి చెందక, సర్వమతాల సమరససారాన్ని తమలో దర్శింపచేస్తూ, మహోన్నతమైన మానవతను, ప్రేమోన్మయమైన శరణాగతి పథాన్ని శ్రీసాయిబాబా ప్రబోధించారు.**



# సమాధానం చెప్పే సమాధి

**భక్తుడు :**'సమాధి' అనే పదాన్ని కాస్త వివరిస్తారా?

**గురువుగారు :** ప్రేమను అనుభవించడం, ఆ ఆనందం లేదా పరిపూర్ణత్వం – దానిని మీరెలా పిలిచినా సరే – ఆ స్థితికి అడ్డుపడే అసంకల్పితమైన భావనలు కానీ, ఆలోచనలు కానీ లేకుండా అందులో పూర్తిగా లీనమైపోవడం. ఆ స్థితే 'సమాధి'.

**భక్తుడు :** గురువుగారూ! మరి బాబా పార్థివదేహాన్ని ఉంచిన ప్రదేశాన్ని కూడా "సమాధి" అని ఎందుకంటారు?

**గురువుగారు :** "సమాధి" అన్న పదానికి పలు రకాల అర్థాలు ఉన్నాయి. మొదటి అర్థం – పార్థివదేహాన్ని ఖననం చేసే ప్రదేశం. మరణించిన ఏ వ్యక్తిని ఖననం చేసిన ప్రదేశాన్నైనా 'సమాధి' అనవచ్చు (అంటారు). కాబట్టి ఒక అర్థం – సమాధి, గోరీ (tomb) అని. "సమాధి" అంటే సమాధానం పొందిన స్థితి. ఏ స్థితిలోనైతే మనలో అస్పష్టంగా ఉన్న సంపూర్ణత్వభావనను అనుభవపూర్వకంగా వాస్తవం చేసుకోవాలన్న మన అన్వేషణ ఫలించి, మన అవసరాలన్నీ తీరిపోతాయో అటువంటి స్థితి – ఇది 'సమాధి'కున్న రెండవ అర్థం. మూడవ అర్థం ఏమిటంటే, మనల్ని ప్రక్కకు లాగే పరస్పర విరుద్ధమైన భావోద్వేగాలుగానీ, ఆలోచనలుగానీ లేకుండా మనలోని భావోద్వేగాలు ఓ పరిపూర్ణ సామరస్యాన్ని పొంది అలా తన్మయమయ్యే మనస్సు యొక్క స్థితి. ఆ ఆనందప్రదమైన స్థితిని కూడా 'సమాధి' అంటారు. "సమాధి"కి సరైన అర్థం ఏమిటంటే ఏ విధమైన సంఘర్షణలు తిరిగి తలెత్తడానికి తావులేకుండా అక్కడితో మన అవసరాలన్నీ సంపూర్ణంగా తీరిపోవడం – విషయమంతటితో సమాప్తం అన్నమాట.

ఇకపై ఎటువంటి వైరుధ్యాలు తిరిగి తలెత్తడానికి కారణమైన బీజాలు కూడా ఉండవు. మామూలుగా భౌతికంగా చూస్తే మరణమనేది జీవితం యొక్క (జీవితానికి సంబంధించిన) శారీరక అవసరాలను తీరుస్తుంది లేదా పరిష్కరిస్తుంది. కాబట్టి మరణించిన తరువాత ఖననం చేసిన ప్రదేశాన్ని 'సమాధి' అంటారు. కానీ పారమార్థిక దృష్టితో చూస్తే మన యొక్క పారమార్థిక అవసరాలు అన్నీ సమాధానపడి


మహనీయులలోని మహాత్మ్యం చక్కెరలోని మాధుర్యం వంటిది. చక్కెర "నేనిక్కడున్నాను రండి! రారండి!!" అని చీమలను ఆహ్వానించదు. చక్కెరలోని మధురిమను తాము ఎక్కడున్నా గుర్తించి, దానివైపుకు ఆకర్షింపబడే సహజప్రజ్ఞ చీమలకు స్వాభావికంగానే ఉంటుంది. నిజమైన మహాత్ములను లోకం ఏ ప్రచారం లేకపోయినా ఇట్టే గుర్తిస్తుంది.






సంపూర్ణత్వం పొందిన స్థితి ఏదైతే ఉందో, ఏ స్థితిలోనైతే మనలోని అస్పష్టమైన పరిపూర్ణత్వం ఒక విస్పష్టమైన రూపాన్ని సంతరించుకొని పూర్ణత్వస్థితి మనకు అనుభవమవుతుందో – అదీ 'సమాధి'. అందుకని "సమాధి" అనే పదాన్ని వివిధ రీతులలో ఉపయోగించవచ్చు.

బాబా "సమాధి"లో ఉన్నారు. ఆ చైతన్యస్థితిలో ఉన్నారు. మనం ప్రత్యక్షంగా చూచే బాబా సమాధిస్థానం ఆయన భౌతికదేహాన్ని ఖననం చేసిన ప్రదేశం కాబట్టి అది ఆయన 'సమాధి', మనం అక్కడకి వెళ్ళినప్పుడు మన అవసరాలు సమాధానపడి మనం పొందే అనుభవం 'సమాధి'. ఇలా బాబా సమాధికి "సమాధి" అనే పదానికి ఉన్న అన్ని అర్థాలు వర్తిస్తాయి. అందుకనే బాబా, "నా సమాధి సమాధానమిస్తుంది!" అన్నారు. ఆయన పరిపూర్ణస్థితి భక్తుల వివిధ రకాల అవసరాలు తీరుస్తుంది. అది సమాధానమిచ్చే సమాధి.

**గురువుగారు :**1918కి ముందు కూడా బాబా తమ దేహానికి పరిమితమై లేరు. ఎదుకంటే బాబానే స్వయంగా, "నా ముర్షద్ (గురువు) నన్ను ఏనాడో ఈ దేహం నుంచి విడుదల చేశారు. ఎవరైతే ఈ దేహాన్నే సాయిబాబా అనుకుంటారో వారు సాయిబాబానసలు చూడనట్లే" అని చెప్పారు. తమ దేహం నుండి ఆయన అప్పటికే విడుదలయ్యారు కనుక నిజానికి ఆయన దేహమే ఒక సమాధి, కొద్దిమందితో వ్యవహరించగల పరిమితమైన కదలాడే ఒక చిన్న సమాధి. ఆయన ప్రేమ స్వరూపులు, పెరుగుతున్న భక్తుల అవసరాలు తీర్చాలనుకున్న వారు కనుక, భక్తులకు కూడా ఆయనతో వ్యవహరించడానికి ఒక ఆలంబన కావాలి కనుక తరువాత ఆయన మారవలసివచ్చింది. అందుకని ఆయన తమ 'సమాధి'ని మార్చుకున్నారు. ఆ సమాధి (ఆయన భౌతిక శరీరం) నుంచి తమ దేహం యొక్క ఆకారం యొక్క పరిధిని పెంచి ప్రస్తుతం ఉన్న సమాధికి మారారు. అందుకనే ఆయన, "నా సమాధి మాట్లాడుతుంది, నా సమాధి కదులుతుంది, నా సమాధి సమాధానం చెబుతుంది" అన్నారు. ఆయన భౌతికదేహం అంతకు ముందు సమాధానమిస్తూ ఉండిన రీతిలోనే!

**గురువుగారు :** మనం బాబా రూపాన్ని చూచి ఆయన ఒక సద్గురువు అని భావిస్తాము. కానీ ఏ లక్షణాలను అనుసరించి (అలా అనుకుంటాము!) ఆయన ఒక ప్రత్యేకమైన స్థితిలో ప్రకటమైనారు


శ్రీసాయిబాబా తామొక సామాన్యమైన పేదఫకీరునని, అల్లాయే అందరికీ యజమానియనీ, తాము ఆ సర్వేశ్వరుని సేవకుడనని పదే పదే పలికినా, ఆయన నుండి సహజంగా ప్రకటమైన మహిమ మూలకంగా లోకం ఆయనను సద్గురు సామ్రాట్టుగా, అవతార పురుషునిగా, దైవస్వరూపునిగా గుర్తించి, ఆరాధించింది.
